




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 173 | గురువారం 5 - 3 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 173 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 5 THURSDAY MARCH 2026 | PAGES : 8 | Rs :2-00


## ఫ్యాక్షన్ రాజకీయాలకు ఫుల్ స్టాప్.. బాధితుల కుటుంబాలకు ఉద్యోగ భరోసా: మంత్రి లోకేశ్




- ఫ్యాక్షన్ రాజకీయాలకు శాశ్వతంగా ముగింపు పలకడమే తమ లక్ష్యమన్న మంత్రి
- వైఎస్ హయాంలో రాష్ట్రంలో మారణహోమం జరిగిందని ఆరోపణ
- గత ప్రభుత్వం ఈ బిల్లును కౌన్సిల్‌లో ఉద్దేశపూర్వకంగా అడ్డుకుందని విమర్శ

అమరావతి: రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు శాశ్వతంగా ముగింపు పలకడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, అందులో భాగంగానే ఫ్యాక్షన్ దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు చట్టం తీసుకొస్తున్నామని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పల్నాడులో దారుణ హత్యకు గురైన బీసీ నేత తోట చంద్రయ్య కుటుంబానికి న్యాయం చేసే క్రమంలో "ఏపీ పబ్లిక్ సర్వీసు నియామకాల సవరణ బిల్లు"ను ఆయన ఇవాళ శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ఒక వ్యక్తికో, పార్టీకో సంబంధించింది కాదని, ఫ్యాక్షన్ రహిత సమాజ నిర్మాణం కోసం చేస్తున్న ప్రయత్నమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "2022 జనవరి 12న బీసీ నాయకుడు తోట చంద్రయ్యను నడిరోడ్డుపై అత్యంత కిరాతకంగా హత్య చేసిన దృశ్యాలు రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరు. కేవలం పసుపు జెండా వీడనన్నందుకు, జై చంద్రబాబు అన్నందుకు ఆయన్ను పొట్టన పెట్టుకున్నారు. అటువంటి త్యాగధనుడి కుటుంబానికి అండగా నిలబడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అందుకే చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని నిర్ణయించాం. ఇది కేవలం టీడీపీ నిర్ణయం కాదు, కేబినెట్‌లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో చర్చించగా, ఇది చాలా మంచి నిర్ణయమని ఆయన సమర్థించారు. బీజేపీతో సహా కూటమి పక్షాలన్నీ దీనికి మద్దతు తెలిపాయి" అని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఈ బిల్లును శాసనసభలో ఆమోదించి మండలికి పంపితే, అక్కడ ఉద్దేశపూర్వకంగానే దానిని తొక్కిపెట్టారని లోకేశ్ ఆరోపించారు. ఒక బీసీ బిడ్డకు న్యాయం జరగకుండా అడ్డుకున్నారని, అయినా నిబంధనల ప్రకారం మరోసారి ఈ బిల్లును సభ ముందుకు తీసుకొచ్చామని తెలిపారు. ఫ్యాక్షన్ బాధిత కుటుంబానికి ప్రభుత్వ అండ ఉంటే, వారి జోలికి రావడానికి ప్రత్యర్థులు భయపడతారనే ఉద్దేశంతోనే ఈ చట్టం చేస్తున్నామని, ఇది ఒకరికి మేలు చేయడం కాదని, మొత్తం సమాజానికి మేలు చేసే బాధ్యత అని ఆయన అన్నారు.

**గతాన్ని గుర్తుచేసిన లోకేశ్**


రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాల చరిత్రను లోకేశ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. "1995లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక ఫ్యాక్షనిజంపై యుద్ధం ప్రకటించారు. కానీ, 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యాక తొలి రెండేళ్లలోనే రాష్ట్రవ్యాప్తంగా 164 మంది టీడీపీ కార్యకర్తలను కిరాతకంగా హత్య చేశారు. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో మారణహోమం సృష్టించారు. ఒక కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి వచ్చేలోపే మరో హత్య వార్త వినాల్సి వచ్చేది. ఆనాడు ఫ్యాక్షన్ బాధితుల పిల్లలు మళ్లీ అవే దారుల్లో పయనించకూడదని చంద్రబాబు హైదరాబాద్‌లో ఎన్టీఆర్ మోడల్ స్కూల్ ఏర్పాటు చేసి, వారిని సొంత బిడ్డల్లా చదివించారు. ఆ కుటుంబాలకు అండగా నిలిచారు" అని లోకేశ్ వివరించారు. ఈ బిల్లును సభ ఏకగ్రీవంగా ఆమోదించి, ఫ్యాక్షన్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి సహకరించాలని ఆయన సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

## అమెరికా వద్ద క్షిపణి నిల్వలు తగ్గిపోతున్నాయా? పెంటగాన్ నివేదిక లీక్



న్యూఢిల్లీ : అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం రోజురోజుకూ ముదురుతోంది. యుద్ధం కొనసాగుతున్న ఈ పరిస్థితుల్లో పెంటగాన్ నుంచి వచ్చిన హెచ్చరిక చర్చనీయాంశంగా మారింది. అమెరికా వద్ద రోజురోజుకూ క్షిపణి నిల్వలు తగ్గిపోతున్నట్లు పెంటగాన్ నివేదిక లీక్ అయింది. మరో 10 రోజులు ఇలాగే దాడులు కొనసాగిస్తే కీలకమైన క్షిపణుల నిల్వలు తగ్గిపోవచ్చని ఈ నివేదిక హెచ్చరించి ంది. ముఖ్యంగా ఇంటర్ సెప్టర్ క్షిపణులు, గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ల నిల్వలు గణనీయంగా తగ్గినట్లు తెలుస్తోంది. ఇరాన్ డ్రోన్లు, క్షిపణులను ఎదుర్కోవడంలో ప్రస్తుతం ఇవి కీలక పాత్రను పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పది రోజులు దాడులు కొనసాగితే పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం ఉందని నివేదికలు చెబుతున్నాయి.ఆయుధ, క్షిపణి సంపత్తిని తిరిగి పెంచుకునేందుకు అధిక ఖర్చులు భరించాల్సి ఉంటుందని ఈ నివేదిక పేర్కొంది. కీలకమైన ఆయుధాల కొరత వల్ల ఇరాన్ దాడులను తిప్పికొట్టడం అసాధ్యంగా మారే అవకాశం ఉందని హెచ్చరించింది. గత కొన్నేళ్లుగా మిత్రదేశాలైన ఇజ్రాయెల్, ఉక్రెయిన్‌లకు ఆయుధ సంపత్తిని అందిస్తుండటంతో నిల్వలు తగ్గిపోతున్నట్లు తెలిపింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రకటన మాత్రం మరోలా ఉంది. తమ వద్ద లెక్కలేనన్ని ఆయుధాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇరాన్ తో పోరాడటానికి కావాల్సిన ఆయుధాలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యాధునిక ఆయుధాలను ఇతర దేశాల్లోనూ నిల్వ చేశామని వెల్లడించారు. ఇరాన్‌పై దాడులు మరో ఐదు వారాలు లేదా అంతకంటే ఎక్కువగా కొనసాగవచ్చునని తెలిపారు.

## వాళ్లను చంపేస్తాం.. యుద్ధం ఆగదు: ఇరాన్ సంచలన వార్నింగ్



న్యూఢిల్లీ : ఇరాన్ పై ఇజ్రాయెల్- అమెరికా సంయుక్తంగా దాడులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. శనివారం ప్రారంభమైన దాడులు రోజురోజుకూ ఉద్ధృతం అవుతూనే ఉన్నాయి. ఇజ్రాయెల్ సైన్యం.. ఇరాన్ సుప్రీం లీడ్ అయతొల్లా అలీ ఖమేనీని హతమార్చడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారా స్థాయికి చేరాయి. ఇరాన్ సైతం ఇజ్రాయెల్ తో పాటు గల్ఫ్ దేశాలపై దాడులకు పాల్పడుతోంది. యూఏఈ, కువైట్, ఖతార్, బహ్రెయిన్, సౌదీ అరేబియా, సైప్రస్, ఇరాక్, జోర్డాన్ తదితర దేశాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేస్తోంది.అయితే తాజాగా యుద్ధంపై ఇరాన్ సంచలన వ్యాఖ్యలు చేసింది. అమెరికాతో చర్చలు జరపాలన్న ఆలోచనలో ఇరాన్ లేదని ఖమేనీ సన్నిహితుడు మహమ్మద్ మక్బర్ తేల్చి చెప్పారు. తమకు అవసరం ఉన్నంత కాలం మిడిల్ ఈస్ట్ లో యుద్ధం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. ఈ మేరకు అమెరికాతో చర్చలు లేవని.. యుద్ధాన్ని కొనసాగిస్తామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అమెరికాను తాము నమ్మలేమని తేల్చారు.మరోవైపు ఇరాన్- ఇజ్రాయెల్ వైమానిక దాడులకు సంబంధించి సపోర్ట్ గా ఏమైనా మాట్లాడినా.. చేసినా కఠిన శిక్షలు ఉంటాయని ఇరాన్ జ్యుడిషియరీ చీఫ్ స్పష్టం చేశారు. ఇరాన్ శత్రు దేశాలకు ఏ విధంగా సహకరించినా మరణశిక్ష విధించే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం యుద్ధ సమయంలో ఇజ్రాయెల్, అమెరికాకు సహకరించిన వారికి మరణశిక్ష విధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఇక ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు ఇరాన్ ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఇరాన్ లోని మషాద్ నగరంలోని ఖమేనీ ప్రార్థనా స్థలంలోనే అంత్యక్రియలను చేయనున్నట్లు సమాచారం అందుతోంది. స్థానిక కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 10 గంటలకు అంత్యక్రియలు ప్రారంభించినట్లు స్పష్టం చేశారు. ఈ అంత్యక్రియల కార్యక్రమం మూడు రోజుల పాటు జరగనున్నట్లు వివరించారు.ఇక ఇరాన్ పై ఇజ్రాయెల్- అమెరికా సంయుక్తంగా దాడులు చేపట్టిన విషయం తెలిసిందే. శనివారం ప్రారంభమైన దాడుల్లో ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా సైన్యాలు క్షిపణులు, డ్రోన్ దాడులతో రెచ్చిపోయాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మృతి చెందిన విషయం తెలిసిందే. దాంతో ఇరాన్ ప్రతీకార దాడులు చేస్తోంది. ఇజ్రాయెల్ తోపాటు గల్ఫ్ దేశాలపై దాడులకు పాల్పడుతోంది. యూఏఈ, కువైట్, ఖతార్, బహ్రెయిన్, సౌదీ అరేబియా, సైప్రస్, ఇరాక్, జోర్డాన్ తదితర దేశాలపై క్షిపణులు, డ్రోన్ల వర్షం కురిపిస్తోంది.

## ఇవి మనిషి సృష్టించిన తీవ్ర విషాదాలు: కేటీఆర్

- ఇరాన్‌లోని పాఠశాలపై మిస్సైల్ దాడిలో 165 మంది విద్యార్థినులు మృతి
- తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్: ఈ యుద్ధాలు రాబోయే తరాలకు తీరని శోకాన్ని మిగిలిస్తాయని వ్యాఖ్య



హైదరాబాద్: ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా జరుపుతున్న దాడులు తీవ్రరూపం దాల్చాయి. దక్షిణ ఇరాన్‌లోని మినాబ్ పట్టణంలో ఉన్న 'షజ్రే తయ్యెబా' బాలికల ప్రాథమిక పాఠశాలపై జరిగిన మిస్సైల్ దాడిలో 165 మంది విద్యార్థినులు మరణించారన్న వార్త ప్రపంచవ్యాప్తంగా విషాదం కలిగించింది. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల శిథిలాల కింద చిక్కుకుని మరణించిన ఆ 165 మంది బాలికల సామూహిక అంత్యక్రియలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. యుద్ధం వెనుక కారణాలు ఏవైనా, ఇలాంటి మారణహోమాలు మనిషి సృష్టించిన తీవ్ర విషాదాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధాలు రాబోయే తరాలకు కేవలం తీరని శోకాన్ని, వినాశనాన్ని మాత్రమే మిగుల్చుతాయని కేటీఆర్ హెచ్చరించారు.

## నాకు స్పీకర్ నుంచి ఎలాంటి నోటీసులు రాలేదు: దానం నాగేందర్

**రేపో ఎల్లుండో వెళ్లి తన అభిప్రాయాన్ని స్పీకర్‌కు తెలియజేస్తానన్న దానం నాగేందర్**



హైదరాబాద్: అనర్హత పిటిషన్లకు సంబంధించి తనకు ఎలాంటి నోటీసులు అందలేదని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. స్పీకర్ నుంచి తనకు వ్యక్తిగతంగా నోటీసులు అందలేదని వెల్లడించారు. నోటీసులు రేపు అందే అవకాశం ఉందని అన్నారు. అయితే రేపో ఎల్లుండో తాను నేరుగా తన అభిప్రాయాన్ని స్పీకర్‌కు తెలియజేస్తానని అన్నారు.నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహించిన హోలీ వేడుకల్లో దానం నాగేందర్ పాల్గొన్నారు. కార్యకర్తలతో కలిసి ఆయన కాసేపు హోలీ ఆడారు. అనంతరం ఇంటికి వెళ్లే సమయంలో ఆయన అనర్హత పిటిషన్ అంశంపై మాట్లాడారు. తన చిన్ననాటి రోజులు గుర్తుకు వచ్చి యువతతో డ్యాన్స్ చేశానని తెలిపారు.

## రాహుల్ గాంధీకి మంద కృష్ణ మాదిగ లేఖ



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజిక వర్గాన్ని రాజకీయంగా అణచివేస్తోందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ నుంచి మాదిగలకు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం లేకుండా చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు.తెలంగాణకు చెందిన మాదిగ సామాజిక వర్గ నేతకు కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించాలని మంద కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు. గత లోక్‌సభ ఎన్నికల్లో కూడా మాదిగలకు టికెట్లు ఇవ్వలేదని, ఫలితంగా ప్రస్తుతం పార్లమెంట్‌లో తెలంగాణ నుండి మాదిగల గొంతు వినిపించే వారే లేకుండా పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ఒక్క మాదిగ కూడా లేకపోవడం వారి పట్ల పార్టీకి ఉన్న వివక్షకు నిదర్శనమని మంద కృష్ణ విమర్శించారు. మాదిగలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారే తప్ప, పదవుల్లో తగిన వాటా ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు.

## ఐఏఎస్, ఐపీఎస్‌లను బెదిరిస్తున్నారు

**ముఖ్యమంత్రిపై హరీశ్ రావు సంచలన ఆరోపణలు**



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐఏఎస్, ఐపీఎస్‌లను బెదిరిస్తున్నారంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. కలెక్టర్ల సదస్సులో ఆయన బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రికి పరిపాలన చేయడం రావడం లేదని విమర్శించారు. ఐఏఎస్, ఐపీఎస్‌లను పదేపదే బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు.రెండున్నరేళ్లలోనే ఐదుసార్లు భారీ ఎత్తున అధికారులను బదిలీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తరచూ బదిలీలతో పాలన కుంటుపడుతోందని అన్నారు. పరిస్థితులను అర్థంచేసుకునే లోపే అధికారులను బదిలీ చేస్తున్నారని విమర్శించారు.జీహెచ్ఎంసీ కమిషనర్లు కూడా రెండున్నరేళ్లలో నలుగురు మారారని తెలిపారు. ముఖ్యమంత్రి లేదా మంత్రులకు నచ్చకపోతే ఆ అధికారులను వెంటనే బదిలీ చేస్తున్నారని ఆరోపించారు. కొందరికి పోస్టింగులు ఇచ్చి జాయిన్ చేసుకోవడం లేదని విమర్శించారు. త్వరలో కాంగ్రెస్ నేతల అవినీతిని, బినామీలను బయటపెడతామని హెచ్చరించారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## చెంపదెబ్బ...గోడదెబ్బ !

దేశంలో రెండు అసాధారణమైన కేసులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. న్యాయవ్యవస్థ గట్టిగా నిలబడేలా తీసుకున్న చర్యలు ఇప్పుడు రాజకీయ నాయకుల కళ్లు తెరిపిస్తాయా లేదా అన్నది చూడాలి.

ముందుగా ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కామ్‌పై ఇచ్చిన తీర్పు ఒకటయితే..ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల్లో న్యాయవ్యవస్థపై అచ్చేసిన పాఠ్యాంశం మరొకటి. ఈ రెండు కేసుల్లో న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులు లేదా ఆదేశాలు నేరుగా కేంద్రాన్ని ప్రశ్నించాయి. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిలదీసాయి. ఇంతకన్నా ఘోరం మరోటి ఉండదు. ఎందుకంటే తమ చేతుల్లో ఉన్న అధికారాన్ని గుప్పిట పెట్టుకుని దర్యాప్తు సంస్థల ద్వారా లిక్కర్ కేసును అల్లిన తీరు చూస్తే ఇడి, సిబిఐల పరువు పోయింది. సిబిఐ అధికారిపై విచారణ చేయాలని ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు చూస్తే కేంద్రం సిగ్గుతో తలదించుకోవాలి. ఇక్కడ సిబిఐ ఇంత నిర్లక్ష్యంగా ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసినందుకు బాధపడాలి. అంటే దాని ప్రతిష్టను అదే దిగజార్చుకుంది. కనీస సమాచారం, దానికి తగ్గ అవసరమైన సాక్ష్యాలు లేకుండా ఓ కేసును గాలిలో మేడలు కట్టినట్లుగా అల్లడం వెనక ఎంతటి నిర్లక్ష్యం ఉందో తెలియచేసింది. రాజ్యాంగ పదవిలో ఉన్న సిఎం కేజ్రీవాల్‌ను జైలులో పెట్టారు. ఉపముఖ్యమంత్రి సిసోడియాను జైలులో పెట్టారు. అంటే ఎంతటి దుర్మార్గానికి సిబిఐ, ఇడిలు ఒడిగట్టాయన్నది తేలిపోయింది. ఇదే విషయాన్ని జడ్జి ప్రశ్నించారు. నిజంగానే లిక్కర్ పాలసీ కేసు అన్నది ఓ అభూత కల్పన కేసు. అందులో ముడుపులు ముట్టాయనడానికి ఆధారాలు లేవు. ఈ కేసుతో సిబిఐ తన తీరును మార్చుకోవాలి. పక్కా సమాచారంతో కేసులను చేపట్టాలి. తద్వారా పోయిన ప్రతిష్టను ఇనుమడించేలా చేసుకోవాలి. ఇది సిబిఐ పరువే కాదు, దేశానికి సంబంధించి ప్రతిష్ట కూడా ఇందులో దాగి ఉంది. సిబిఐ సరిగా పనిచేస్తేనే, ప్రజలకు నమ్మిక ఉంటుంది. ఈ కేసులో ఆధారాలు ఉంటేనే హైకోర్టుకు వెళ్లడం మంచిది. అక్కడా భంగపడేకన్నా ఆధారాలు, సాక్ష్యాలను సేకరించాలి. ప్రాథమకి సమాచారం ఉంటేనే ముందుకు నడవాలి. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడే కేసుల నుంచి సిబిఐ, ఇడిలలను దూరంగా ఉంచడం మంచిది. నిజానికి కెసిఆర్ హయాంలో జరిగిన అవినీతిపై కేసులు లేవు. జగన్ హయాంలో జరిగిన ఆర్థిక అవతవకతలపైనా కేసులు లేవు. ఇలాంటి వారి వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది. వీటిపై చర్యలు తీసుకుంటే రాష్ట్రాల్లో పాలకుల్లో భయం ఉంటుంది. ఇకపోతే మరో కేసులో సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా, ఉద్దేశ్య పూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని మేం వదలిబెట్టం. దీని వెనుక ఎవరున్నారో మేం తెలుసుకోవాలనుకుంటున్నామని సిజెఐ అనడం చూస్తుంటే..ఎంతటి నిర్లక్ష్యం ఉందో తేటతెల్లం అయ్యింది. ఈ వ్యవహారంతో కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఆ చాప్టర్లను ఇద్దరు వ్యక్తులు రూపొందించారని, వారు యుజిసి లేదా మరే మంత్రిత్వ శాఖతోనూ కలిసి పనిచేయడం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణ ఇచ్చారు.ఆ పాఠ్యాంశాన్ని ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఇప్పటికే ప్రచురితమైన పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడం ద్వారా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని గట్టిగా నిలదీసినట్లు అయ్యింది. అయితే 8వ తరగతి పాఠ్యాంశం వంటిది హఠాత్పరి ణామం కాదు. గత దశాబ్ద కాలంగా ఎన్‌సిఇఆర్‌టి, ఇతర కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల చర్యలు తరచు వివాదాస్పదంగా మారుతున్న విషయం అందరికీ తెలిసిందే! పాఠ్యాంశాల్లో కొన్ని తొలగింపులు, అర్థరహిత మైన చేర్పులతో మీడియాలో పతాక శీర్షికల్లో వస్తూనే ఉన్నాయి. ఆయా సందర్భాల్లో చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలూ వాటిని ఎత్తిజూపి ప్రజలు, ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారు. ఇప్పుడు నేరుగా న్యాయ వ్యవస్థనే టార్గెట్ చేయడం, సుప్రీం ధర్మాగ్రహంతో కేంద్రం ఆత్మరక్షణలో పడింది. నేరుగా ప్రధానమంత్రి కార్యాలయమే రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టవలసి వచ్చింది. ఈ రెండు వ్యవహారాల్లో కేంద్రం నేరుగా దొరికి పోయింది. కేజ్రీవాల్‌ను అణచివేసే కుట్ర జరిగిందన్న ఇక్కడ తెలిసిపోయింది. అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పుట్టుకుని వచ్చిన కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి అయ్యారు. పంజాబ్‌లో పాగా వేశారు. దేశంలో అనేక చోట్ల ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనను అవినీతి ముద్రతో అణివేసే ప్రయత్నం జరిగిందన్న వాదనలు వచ్చాయి. తెలంగాణలో కెసిఆర్ తనయ కవితను కూడా ఇందులో చేర్చారు. నిజానికి ఈ కేసు బలంగా ఉంటే కోర్టు ఇంత తీవ్రంగా వ్యాఖ్యలు చేసివుండేది కాదు. రాజకీయంగా తీసుకునే నిర్ణయాలకు సిబిఐ, ఇటి లాంటి వ్యవస్థలను దుర్వినయోగం చేయడం తగదు. ఇప్పటికైనా కేంద్రం తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు మేలుజరిగే మంచి పనులపై దృష్టి సారించాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి. అందుకు సమర్థవంతులైన అధికారులను నియమించుకోవాలి.

# సముద్ర మొక్కల పెంపకం ద్వారా తక్కువ ఖర్చు, ఎక్కువ దిగుబడి



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 04: సముద్ర మొక్కల పెంపకంతో మహిళల తలసరి ఆదాయం పెరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. చిన్నగంజాం మండలం పెద్దగంజాం ఏటుమెగ గ్రామంలో సముద్రం మొక్కల పెంపకం యూనిట్ ను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా సముద్రంలో చేపట్టిన సముద్ర మొక్కల పెంపకం యూనిట్, సాగు విధానాలను ఆయన పరిశీలించారు. మత్స్యకారులైన మహిళలు పొందుతున్న ఆదాయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అత్యంత తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించే సముద్ర మొక్కల పెంపకం, మార్కెటింగ్ విధానాలపై ఆరా తీశారు. ఎన్నో పోషక విలువలు, ఔషధాల కొరకు వినియోగించే సముద్ర మొక్కల పెంపకంతో మత్స్యకార మహిళల జీవితాలు మారిపోను ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సహకారం, సెర్ప్ ద్వారా యూనిట్ల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని ప్రోత్సాహం అందిస్తుందన్నారు. వరి పంట మాదిరిగానే సముద్రంపై ఈ పంట సాగు చేయడం సంతోషదాయకం అన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సాగు చేయడానికి అవసరమైన పెట్టుబడి నిధి సెర్ప్ ద్వారా ప్రభుత్వమే ఇస్తుందన్నారు. ఈ మొక్కలు 45 రోజుల్లో పెరుగుతుందని, వాటిని ఔషధాలకు వినియోగిస్తారని చెప్పారు. ఎన్నో పోషక విలువలు ఉన్న ఈ మొక్కలను ఆహార పదార్థాలలోనూ వినియోగిస్తున్నట్లు వివరించారు. ఇలాంటి సాగుతో ఆర్థిక వనరులు మెరుగుపడతాయని, ముఖ్యంగా చేపల వేట నిషేధ సమయంలో ఎంతో ఉపకరిస్తుందన్నారు. సముద్ర మొక్కల పెంపకంతో మహిళల ఆర్థిక వనరులు మెరుగుపడతాయని కేంద్ర ప్రభుత్వం సీఎంసిఆర్ఐ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ తెలిపారు. గడిచిన కొంతకాలంగా చిన్నగంజాం మండలం పెద్దగంజాం తీర ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో పరిశోధనలు చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఈ ప్రాంతంలో ఈ మొక్కల ఉత్పత్తి వేగంగా ఉందని స్పష్టం చేశారు. అధిక దిగుబడి వచ్చే ప్రాంతంగా గుర్తించామన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వానికి నివేదించగా వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి యూనిట్ మంజూరు చేసినట్లు వివరించారు. సముద్రంలోని విలువైన లవణాలను ఈ మొక్క గ్రహిస్తుందని, అందుకే అధిక పోషకాలు ఉన్నాయన్నారు. ఈ మొక్కల నుంచి కపాపైకస్ బయో ఫార్ములా తీస్తున్నట్లు వివరించారు. ఈ మొక్కలలో కరాజీనా అధికంగా ఉత్పత్తి అవుతున్నట్లు పరిశోధనల్లో తేలిందన్నారు. ఒక యూనిట్ ప్రారంభించగా ప్రస్తుతం 50 టన్నులు ఉత్పత్తి వచ్చిందన్నారు. ఒక టన్ను ధర రూ.50 వేలు ఉన్నట్లు తెలిపారు. ఒక్క మహిళ 8 క్లస్టర్లు వేసుకోవడానికి అవకాశం ఉందని ఆయన సూచించారు. 8 మీటర్ల చొప్పున 8 ప్లాస్టిక్ పైపులతో గడులుగా ఏర్పాటు చేసి ఒక్కో గడికి 12 మీటర్ల వెడల్పు చొప్పున వలలు, ట్యూబ్ నెట్ ద్వారా సముద్ర మొక్కలు సాగు చేయవచ్చని అవగాహన కల్పించారు. ప్రస్తుతం 32 మంది మహిళలు పనిచేస్తున్నారని తెలిపారు. బయట మార్కెట్లో ఈ మొక్కలకు ఎంతో డిమాండ్ ఉందని వివరించారు. ఆయన వెంట డిఆర్డిఏ పిడి బి.సింగయ్య, చీరాల ఆర్డీవో టి చంద్రశేఖర్, తహసిల్దార్, ఎంపీడీవో, ఏపీఎం సుబ్బారావు, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఎస్సీ కమిషన్ ఫీల్డ్ ఎంక్వయిరీ: జనసేన నాయకుడు విన్నకోట సురేష్ చొరవతో భూవివాదంపై దృష్టి

రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 04: బాపట్ల మండలానికి చెందిన చంద్రకాంత్ అనే వ్యక్తి తన భూమి 2023 సంవత్సరం నుంచి వివాదంలో ఉందని పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ కు అర్జీ సమర్పించారు. ఆయన ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో కమిషన్ ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించింది. కమిషన్ చైర్మన్ జవహర్ ఆదేశాల మేరకు కమిషన్ సభ్యులు డాక్టర్ గౌతమ్, సీతారాంలను ఫీల్డ్ ఎంక్వయిరీ కోసం మంగళవారం నాడు బాపట్లకు పంపించారు. సభ్యులు బాపట్ల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సంబంధిత రెవెన్యూ అధికారులతో సమగ్రంగా చర్చించారు. భూవివాదానికి సంబంధించిన రికార్డులు, పహాణీలు, ఫిర్యాదు వివరాలను పరిశీలించారు. అనంతరం బాధితుడు చంద్రకాంత్‌ను నేరుగా కలిసి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ, ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తుల హక్కులను కాపాడటం తమ రాజ్యాంగబద్ధ బాధ్యత అని స్పష్టం చేశారు. విచారణ నివేదికను ప్రభుత్వానికి సమర్పించి, బాధితుడికి న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పరిణామాల్లో బాపట్ల నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై చురుకుగా స్పందించే జనసేన పార్టీ నాయకుడు విన్నకోట సురేష్ పాత్ర ప్రత్యేకంగా నిలిచింది. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తికి అన్యాయం జరుగుతుందనే విషయం తెలుసుకున్న వెంటనే సమస్యను ఉన్నత స్థాయికి తీసుకెళ్లి కమిషన్ దృష్టికి తీసుకురావడంలో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు స్థానికులు చెబుతున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో కమిషన్ సభ్యులను విన్నకోట సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో దుశ్శాలువాలతో ఘనముగా సత్కరించి బుద్ధుని విగ్రహాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్లలో ఎస్సీ వర్గాలపై ఎలాంటి అన్యాయం జరిగినా జనసేన పార్టీ మౌనంగా ఉండదు అన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు అని స్పష్టం



చేశారు. బాపట్ల ప్రజల సమస్యలను ప్రభుత్వ వ్యవస్థల దృష్టికి తీసుకెళ్లడంలో ధైర్యం, సామాజిక న్యాయంపై కట్టుబాటు, బాధితులకు అండగా నిలిచే నాయకత్వం ఇవన్నీ విన్నకోట సురేష్ స్థానిక రాజకీయాల్లో ప్రభావాన్ని మరింత బలపరుస్తున్నాయని ఆయన అనుచరులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉన్నత అధికారులు, జనసేన పార్టీ నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, ఏసోబు, పసుపులేటి మహేష్, కారుమూరి ఆంజనేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దర్శి ప్రాంత అభివృద్ధికి తలమానికం...



రాయల్ జర్నలిజం ( దర్శి)మార్చి 4 :

దర్శి మున్సిపల్ పరిధిలోని శివరాజ్ నగర్ లో క్రికెట్ స్టేడియం గ్రౌండ్ ని జిల్లా కలెక్టర్ పి. రాజబాబు తో కలిసి బుధవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు.వారితోపాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు , టిడిపి యువ నాయకులు డా. కడియాల లలిత్ సాగర్ దర్శి మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య , దర్శి తహసీల్దార్ శ్రవణ్ కుమార్ , దర్శి మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ శ్రీరామ్ మూర్తి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ... యువత సమాజ అభివృద్ధికి మూల స్తంభాలని మన యువ నేత మన అందరి స్ఫూర్తి నేత ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. యువతలో ఉన్న క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు మన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , నారా లోకేష్ బాబు నిరంతరం విద్యా, ఉపాధి, నైపుణ్యత, క్రీడా స్ఫూర్తి ఆంధ్ర రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగాతిచ్చిదిద్దే దిశగా పరుగులు తీపిస్తున్నారు. అదే స్ఫూర్తితో దర్శి నియోజకవర్గంలోని 11 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వయసు గలిగిన యువత దాదాపు 25 వేల మంది ఉన్నారని గుర్తించి గౌరవ జిల్లా కలెక్టర్ గారు సహకారంతో స్థానిక ఎమ్మార్వో గారి ఆలోచనతో ఈ క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేసుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. శివరాజు నగర్ ప్రాంత అభివృద్ధికి ఇది ఒక మైలురాయిగా చెప్పవచ్చు అన్నారు. ప్రకాశం జిల్లాలో తొలిసారిగా క్రికెట్ స్టేడియం మన దర్శి లో ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామం అన్నారు. దీని ద్వారా యువతలోని క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం తద్వారా వారి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు క్రీడలు ఎంతో మేలు చేస్తాయని ఆమె వివరించారు. అదేవిధంగా మన 20 నెలల కూటమిపాలనలో పడకేసిన అనేక ప్రాజెక్టులను ముందుకు తీసుకు వెళుతున్నామని దర్శి లో మినీ స్టేడియం ను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఇలా అభివృద్ధి, సంక్షేమం దేయంగా సాగుతున్న కూటమి పాలనలో ప్రజల ఆలోచనలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ సహకారంతో ఈ క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు దర్శి ప్రాంతా అభివృద్ధికి ఒక తలమానికమన్నారు. క్రికెట్ అసోసియేషన్ సహకారంతో ఈ క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని షాప్ చైర్మన్ రవి నాయుడు సహకారాన్ని తీసుకోవడం జరుగుతుందని డాక్టర్ లక్ష్మీ వివరించారు.

**గౌరవ జిల్లా కలెక్టర్ పి. రాజబాబు మాట్లాడుతూ...**

మనసుండాలి మంచి చేయాలన్న ఆలోచన ఉండాలి అన్ని ఆర్థిక నిధులతో సమకూర్చుకోవాలి అనుకోకూడదు కొన్ని కొత్త గా ఆలోచిస్తే అనేకం సాధించవచ్చు అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన స్ఫూర్తి శివరాజు నగర్ క్రికెట్ స్టేడియం ద్వారా సాధ్యం చేయగలిగామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన విధంగా మోడ్రన్ గా ఆలోచించి మంచి చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళితే సాధించలేనిది ఏమీ లేదని అదే స్ఫూర్తితో శివరాజ్ నగర్ లో నిధులకు సంబంధం లేకుండా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వినియోగించుకొని ఈ క్రికెట్ స్టేడియాన్ని ఏర్పాటు చేసుకోవడం ఒక మంచి కార్యక్రమం అన్నారు. స్థానిక ఎమ్మార్వో శ్రావణ్ సూచన మేరకు సీఎం చంద్రబాబు చెప్పిన విధంగా మన కాలంలో ఏదో ఒకటి చేసి చూపించాలన్న సంకల్పం ఇక్కడ కనిపించింది అన్నారు. ఇందుకు అవసరమైన సంపూర్ణ సహకారం ప్రభుత్వపరంగా అందుతుందని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమం లో దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, బిజెపి జిల్లా కమిటీ సభ్యులు తిండి నారాయణరెడ్డి, కౌన్సిలర్ విసిరెడ్డి, గుర్రం బాలకృష్ణ, అంబటి గోవిందరెడ్డి, రామాంజి, నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు కోటమిశ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# రామాయపట్నం పోర్టు నిర్వాసితులకు సకల సౌకర్యాలు...



రాయల్ జర్నలిజం( గుండ్లూరు) మార్చి 4 :రామాయపట్నం పోర్టు కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులకు అన్ని వసతులతో పునరావాస కాలనీలను ఏర్పాటు చేసి ఇస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి శ్రీ.బి.సి. జనార్ధన్ రెడ్డి చెప్పారు. కర్లపాలెం నిర్వాసితులకు రాపూరులో కేటాయించిన పునరావాస కాలనీని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, రాష్ట్ర మ్యారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణలతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం నిర్వాసితులకు ఇళ్ల పట్టాలను వారు అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ‘ ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఇళ్ల పట్టాలిచ్చే అదృష్టం నాకు రావడం సంతోషకరం. ఇంత మంది నిర్వాసితులకి న్యాయం చేయడం కూటమి ప్రభుత్వానికి మాత్రమే సాధ్యము. మీ అందరి త్యాగాలతోనే రామాయపట్నం పోర్టుకు బీజం పడింది. సొంత ఇల్లు, స్వగ్రామాలను ఖాళీ చేసిన మీ త్యాగం మరువలేనిది. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎప్పుడు కలిసినా ఆర్ అండ్ ఆర్ కాలనీ అభివృద్ధి గురించే ప్రస్తావిస్తుంటారు. ఈ కాలనీలో ఏర్పాటు చేసిన రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ లైన్లు వంటి మౌలిక సదుపాయాలు నగరాన్ని తలపిస్తున్నాయి. మంచి వాతావరణంలో ఈ కాలనీ నిర్మించిన అందరికీ అధికారులకు అభినందనలు. ఇచ్చిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కాలనీ నిర్మించింది. రామాయణం పట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టు దాదాపు రూ. 5 వేల కోట్లతో అభివృద్ధి చేస్తున్నాము. బిపిసిఎల్ వంటి కంపెనీల రాకతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందనుంది. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికీ దక్కని అదృష్టం ఈ ప్రాంతానికి దక్కింది. ఇప్పటికే రామాయణపట్నం పోర్టు కోసం రూ.1800 కోట్ల నిధులు ఖర్చు పెట్టాం. ఇప్పటికే 77% పోర్ట్ నిర్మాణం పూర్తి చేశాం. ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలకు మెరుగైన పునరావాసం కల్పించడంపై ప్రత్యేక దృష్టిసారించాం. ప్రాజెక్టు వల్ల ప్రభావితమైన మొండివారిపాలెం, అవులవారిపాలెం, కర్లపాలెం, సాలిపేట గ్రామాల పునరావాస పనులు అత్యాధునిక వసతులతో చేపట్టాం. మొండివారిపాలెం ౘ అవులవారిపాలెం గ్రామాలకు చెందిన 220 నిర్వాసిత కుటుంబాలకు 23.08 ఎకరాల్లో పునరావాస కాలనీ నిర్మాణం పూర్తి చేశాం. ఇప్పటికే ఆయా కుటుంబాలు అక్కడ నివాసం ఉంటున్నాయి. కర్లపాలెం గ్రామానికి చెందిన 371 కుటుంబాలకు 43.67 ఎకరాలు మరియు సాలిపేట గ్రామానికి చెందిన 84 కుటుంబాలకు 8.26 ఎకరాల్లో నూతన =ౘ= కాలనీలను అత్యాధునిక వసతులతో ప్రభుత్వం సిద్ధం చేసింది. ప్యాకేజిలో భాగంగా ప్రతి కుటుంబానికి ఇల్లు నిర్మించుకోవడానికి 5 సెంట్ల స్థలాన్ని కేటాయించాం. నిర్వాసిత కాలనీలలో విశాలమైన సీ.సీ.రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి కోసం ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ ౘ ఆర్.ఓ (=ూ) వాటర్ ప్లాంట్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాం. కమ్యూనిటీ హాల్, పాఠశాల, అంగన్వాడీ సెంటర్ ,ఆరోగ్య ఉప కేంద్రం మరియు ఆలయాలను కూడా నిర్మించాం. స్థానిక యువతకు పోర్టు అనుబంధ రంగాలలో ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ పోర్టు నిర్మాణం పూర్తయితే సుమారు 6 వేల మందికి ప్రత్యక్షంగా, 60 వేలమందికి పరోక్షంగా ఉపాధి లభించనుంది. మత్స్యకారులకు పునరావాసంలో భాగంగా జీవనోపాధి దెబ్బతినకుండా ప్రకాశం జిల్లా రావూరు గ్రామం, మూర్తింపేట వద్ద ఏపీ మారిటైమ్ బోర్డు ఆధ్వర్యంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ (ఫిషింగ్ జెట్టీ) అభివృద్ధి చేస్తున్నారు. మీ అందరి త్యాగాలను గుర్తించుకుంటాం. మీ త్యాగాల పైనే ఈ పోర్ట్ నిర్మాణం సాధ్యమైంది. చాలా కాలం నుంచి పెండింగ్ లో ఉన్న ఉలవపాడు - రాళ్ళపాడు రోడ్డు అంశం స్థానిక ఎమ్మెల్యే నా దృష్టికి తీసుకువచ్చారు. 3 మండలాలను కలిపే ఈ రోడ్డుకు అత్యంత ప్రాధాన్యత కల్పించి త్వరలో అభివృద్ధి చేస్తాం ‘ అని స్పష్టం చేశారు. దామచర్ల సత్య మాట్లాడుతూ పెట్టుబడులు, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్య ఇస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి పోర్టును పూర్తి చేస్తామన్నారు. పోర్టు ద్వారా కందుకూరు నియోజకవర్గంలో లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. ఫలితంగా పక్కనే ఉన్న సింగరాయకొండ, ఇతర మండలాలు కూడా అభివృద్ధి



చెందుతాయి అన్నారు. ఈ పునరావాస కాలనీలో స్మశాన సమస్యను కూడా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలు కూడా త్వరగా చేపట్టాలని ప్రజలకు సూచించారు. ప్రజలకు అవసరమైన అన్ని వసతులు వసతులు కల్పిస్తామని, ఎలాంటి సమస్య ఉన్నా తనను సంప్రదించవచ్చన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు సకల వసతులతో పునరావసర కాలనీలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారుల కోసం జెట్టి నిర్మాణానికి టెండర్లు కూడా పిలిచామని, 20 కోట్ల రూపాయలతో త్వరలోనే దానిని కూడా అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మ్యారీ టైం బోర్డు సీఈవో అభిషేక్ కుమార్, చీఫ్ ఇంజనీర్ రాఘవరావు, ఇన్చార్జి సబ్ కలెక్టర్ నాగిరెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, సర్పంచ్ రమణయ్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సమాజంలో బాలికలు తమను తాము రక్షించుకోవాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 04: అంతర్జాతీయ మహిళా వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీస్ అధికారులు బుధవారం జిల్లాలోని వివిధ పాఠశాల విద్యార్థినిలకు ఆత్మరక్షణ (సెల్ఫ్ డిఫెన్స్) పై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో బాలికలు, మహిళలు తమను తాము రక్షించుకోవడానికి అవసరమైన మెళకువలను కలిగి ఉండటం అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. ఆపద సమయాల్లో భయం వీడి, ఆత్మవిశ్వాసంతో దుండగుల నుండి ఎలా తప్పించుకోవాలో విద్యార్థినిలకు సెల్ఫ్ డిఫెన్స్ మెళకువలను ప్రత్యక్షంగా చేసి చూపించారు. వేధింపులు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏదైనా సమస్య ఎదురైనప్పుడు వెంటనే శక్తి యాప్ వినియోగించి లేదా డయల్ 112 కు కాల్ చేసి సహాయం తీసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థినిల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, మహిళల భద్రతకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విడతల వారిగా ఉచిత కంటి ఆపరేషన్లు : డా. గొట్టిపాటి లక్ష్మీ




రాయల్ జర్నలిజం ( దర్శి) మార్చి 4 : దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో ఈ నెల 1వ తేదీన దర్శి లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం నందు చూపించుకున్న దాదాపు 160 మందికి కంటి శుక్లలా ఆపరేషన్ అవసరం ఏర్పడగా... వారిలో మొదటి విడత గా 10మందిని దర్శి నుండి నరసరావుపేట కి వారి సొంత వాహనం లో తీసుకు వెళ్లి కంటి ఆపరేషన్ చేపించి తిరిగి దర్శి కి చేర్చటం జరిగినది. ఈసందర్బంగా కంటి ఆపరేషన్లు చేపిన్చుకున్న వారు డా. గొట్టిపాటి లక్ష్మీ కి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. మిగతా వారికి కూడా విడతల వారిగా ఉచిత కంటి ఆపరేషన్లు చేపించటం జరుగుతుందని ణతీ. గొట్టిపాటి లక్ష్మీ తీయజేసారు.

# ప్రముఖ సినీ నటుడు అజయ్ ఘోష్‌కు కుర్రా కోటిసూర్యమ్మ స్మారక జీవన సాఫల్య పురస్కారం

రాయల్ జర్నలిజం (ఒంగోలు) మార్చి 04: శ్రీకృష్ణదేవరాయ సాంస్కృతిక సాహిత్య సేవాసమితి ఆధ్వర్యంలో మార్చి 18న ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నిర్వహించే శ్రీపరాభవ నామ తెలుగు సంవత్సర ఉగాది వేడుకలలో ప్రముఖ సినీ నటుడు అజయ్ ఘోష్ కి కుర్రా కోటిసూర్యమ్మ స్మారక జీవన సాఫల్య పురస్కారం అందిస్తున్నట్లు సమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఆహ్వాన కవి సమ్మేళనం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అజయ్ ఘోష్ ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి ప్రకాశం జిల్లా వేటపాలెంలో జన్మించారు. వీరి తండ్రి ప్రత్తిపాటి ఆదినారాయణ ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు. స్వతంత్ర సమరయోధుడు అజయ్ ఘోష్ అనే పేరు తన కుమారునికి పెట్టుకున్నారు. అజయ్ ఘోష్ సినిమా రంగంలోకి రాకముందు ప్రజా జీవితంలో అనేక కష్టాలు పడి, ఉన్నతమైన లక్ష్యంతో కళా రంగంలో విజయాలు సాధించారని పేర్కొన్నారు. సమాజం పట్ల అజయ్ ఘోష్ కి



ప్రత్యేక దృక్పథం ఉందన్నారు. తాను ఎంత ఎదిగినా సామాన్యుడి గానే భావిస్తారని చెప్పారు. 2004లో సిబిఐ ఆఫీసర్ అనే చిత్రం ద్వారా ఈయన సినీ రంగ ప్రవేశం జరిగిందని తెలిపారు. నాటక రంగం పట్ల కూడా ఆయనకి విశేషం మక్కువ ఉందన్నారు. రంగస్థలం మీద వివిధ పాత్రలు పోషించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారని చెప్పారు. ఈ విధంగా సినీ ప్రస్థానం కొనసాగిస్తున్న సమయంలో సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన “పుష్ప “ చిత్రంలో కొండారెడ్డి పాత్ర పాన్ ఇండియా స్థాయిలో ఆయనకి గుర్తింపు తెచ్చిందని చెప్పారు. ఈ విధంగా నాటక, సినీ, ప్రజాసేవలో తనదైన బాణితో ముందుకు సాగుతున్న ఆయనను జీవన సాఫల్య పురస్కారానికి తమ కమిటీ ఎంపిక చేసిందన్నారు. ఫిబ్రవరి 18వ తేదీ జరిగే సభలో జిల్లా ప్రముఖుల చేతుల మీదుగా ఆయనకు ఈ జీవన సాఫల్య పురస్కారం అందజేయడం జరుగుతుందన్నారు. కవులు, కళాకారులు, తెలుగు భాషాభిమానులందరూ ఈ కార్యక్రమా నికి హాజరై దిగ్విజయం చేయాలని కుర్రా ప్రసాద్ బాబు కోరారు.

# రానున్న వేసవి కాలంలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి

## జిల్లాలో రెవిన్యూ శాఖ లో పూర్తి స్థాయి లో అధికారులు ఉన్నారు.

## పి జి ఆర్ ఎస్ లో వచ్చే అర్జీదారులకు ఎండార్స్మెంట్ ఇవ్వాలి: :జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల),మార్చి 04 : ఈ వేసవిలో జిల్లాలో ఏక్కడ కూడా త్రాగునీటి సమస్య రాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆర్డిఓలు, తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, గ్రామీణ నీటి సరఫరా ఈ ఈ లు,ఏ ఈ లు, ఎంపిడిఓ ల తో రెవెన్యూ అంశాలకు సంబంధించి మరియు వేసవిలో త్రాగునీటి సమస్య,మహిళ సంఘాల కు బ్యాంక్ లింకేజీ వంటి అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేసవిలో జిల్లాలో ఏక్కడ కూడా త్రాగునీటి సమస్య రాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు ఆదేశించారు. ఇప్పటి నుండి గ్రామాల్లో ఉన్న బోర్లు ను పరిశీలించులాని, ఎక్కడైన త్రాగునీటి బోర్లు మరమ్మతులు ఉంటే వెంటనే మర్మతులు చేపట్టాలని ఈ ఈలను ఆదేశించారు. ఈనెల 8న నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాటికి మహిళా సంఘాలకు సంబంధించి బ్యాంకు లింకేజీలు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. మండల తాసిల్దారులు ప్రతిరోజు ఒక అంశంపై ఫోకస్ పెట్టి పూర్తిస్థాయిలో పనిచేయాలని తాసిల్దారును ఆదేశించారు. రెవెన్యూ శాఖలు పూర్తిస్థాయిలో అధికారులు ఉన్నారని రెవెన్యూ అంశాలకు సంబంధించి పెండింగ్ లేకుండా పనిచేయాలన్నారు. పి ఓ ఎల్ ఆర్, ఈ పాస్ బుక్స్, హౌసింగ్ ఫర్ ఆల్, రీ సర్వే, న్యూట్రిషన్, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ పెండింగ్ లేకుండా వెంటనే పూర్తి చేయాలని సంబంధిత తహశీల్దార్లు ను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో వచ్చే సమస్యల అర్జీలకు సంబంధించి ఎండార్స్మెంట్ వేసి అర్జీదారునికి వాట్సాప్ ద్వారా పంపించాలన్నారు. ఇతర శాఖలకు సంబంధించి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి వారి ఫోన్ నెంబర్లను అర్జీదారునికి ఇవ్వాలని మండల తహశీల్దార్లు, ఎంపిడిఓ లను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుంచి డి ఆర్ ఓ.జి.గంగధర్ గౌడ్, మెప్మా,డిఆర్డీఏ, ఐ సి డి ఎస్ పిడీలు, ఆనందపాల్, సింగయ్య,రాధమాదవి జిల్లా భూ రికార్డ్స్ ఏ డి తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు నియోజకవర్గానికి రూ.5.60 కోట్ల ఆర్ ౘ బి రోడ్ల మంజూరు



రాయల్ జర్నలిజం ( గిద్దలూరు) మార్చి 4: కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటుందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో సరైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే ప్రభుత్వశీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి ఆర్ ౘ బీ రోడ్ల మరమ్మత్తుల కోసం రూ. 5.60 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ నిధులతో గిద్దలూరు నియోజకవర్గం లోని పాడైన రోడ్లను మరమ్మతులు చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు ప్రజల అవసరాలు అభివృద్ధి కార్యక్రమాలపై కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..



చిత్తూరు: జిల్లా పలమనేరు దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైవేలో వెళుతున్న ఓ కారు లారీ కిందుకు దూసుకెళ్లడంతో ప్రమాదంలో ఐదుగురు చనిపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను ఆస్పత్రికి తరలించారు. చనిపోయినవారిని కర్ణాటకకు చెందిన వారిగా గుర్తించారు. ఓవర్ స్పీడ్ కారణంగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. చనిపోయినవారిలో ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు.చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పలమనేరు శివారులో వేగంగా వచ్చిన కారు లారీని వెనుక నుంచి ఢీకొట్టి దాని కిందకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. హైవేపై స్లోగా వెళ్తున్న లారీని, కారు వెనుక నుంచి వచ్చి బలంగా ఢీకొట్టింది. ఆ దాటికి లారీ 200 మీటర్ల దూరం ముందుకు కదిలింది. బెంగళూరుకు చెందిన ఓ కుటుంబం తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శన నిమిత్తం వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కారు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. కారు లారీ కింద ఇరుక్కొని నుజ్జునుజ్జయ్యింది. వాహనంలో మృతదేహాలు చిక్కుకుపోయాయి. జేసీబీ సాయంతో కారును బయటకి తీసి, మృతదేహాలను తీసుకొచ్చారు.ఈ ప్రమాదంలో ఇద్దరు పురుషులు, ముగ్గురు మహిళలు మృతి చెందారు. మృతి చెందిన వారిని 33 ఏళ్ల పూజ, 59 ఏళ్ల జయంతి, 61 ఏళ్ల కుసుమ, 61 ఏళ్ల నాగరాజారావు, 71 ఏళ్ల మోహన్ దాస్‌గా పోలీసులు గుర్తించారు. వీరందరూ ఒకే కుటుంబానికి చెందినవారు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. ప్రమాదం జరగ్గానే స్థానికులు పరుగెత్తుకొచ్చి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.లారీ పలమనేరు నుంచి నెల్లూరు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు బెంగళూరు నగరంలోని రాజాజీ నగర్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. బంధువులకు సమాచారం ఇచ్చారు. పలమనేరు రోడ్డు ప్రమాదం ఘటన గురించి తెలియగానే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరపాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### తిరుపతి జిల్లాలో యువకుడు మృతి

తిరుపతి జిల్లాలో ఓ యువకుడు అతిగా మద్యం తాగా కాలువలో పడి చనిపోయాడు. యువకుడి మృతదేహాన్ని గుర్తించిన పారిశుద్ధ్య కార్మికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆటో డ్రైవర్ దివాకర్ స్నేహితులతో కలిసి సోమవారం రాత్రి మద్యం సేవించాడు. ఆ తర్వాత ఇంటికి వెళ్లి మళ్లీ మద్యం కొనడానికి డబ్బులు కావాలని భార్యతో గొడవపడ్డాడు. కొద్దిసేపటి తర్వాత అక్కడి నుంచి లిక్కర్ షాపునకు వెళ్లి మద్యం కొనుగోలు చేశాడు. అయితే మురుగుకాలువ దగ్గర పడి చనిపోయాడు. మంగళవారం రోజు పారిశుద్ధ్య కార్మికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు యువకుడి మృతదేహాన్ని రుయా ఆస్పత్రికి తరలించారు. అయితే చనిపోయిన యువకుడు షర్ట్ లేకుండా ఉండటంపై అనుమానాలువ్యక్తమయ్యాయి. భార్య ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.. ఘటనా స్థలానికి సమీపంలో సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో వృద్ధుడు చెరువులో పడి చనిపోయాడు. స్థానికంగా ఆవుల మేపుతూ జీవనం సాగిస్తున్న గంగాధరం చిత్తూరు రూరల్ మండలం బండపల్లిలో చెరువు దగ్గర సాయంత్రం కూర్చున్నాడు. ప్రమాదవశాత్తు జారిపడి నీటమునిగి ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఏపీలో మహిళలకు ఉమెన్స్ డే కానుక..

అమరావతి : ఏపీ ప్రభుత్వం ఉమెన్స్ డే రోజు మహిళల కోసం కొత్త కార్యక్రమాలు, పథకాలను ప్రారంభించనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా వీటికి శ్రీకారం చుట్టనున్నారు. డ్వాక్రా మహిళల కోసం రెండు పథకాలను ప్రారంభిస్తారు. అంతేకాదు కొన్ని యాప్‌లను కూడా లాంచ్ చేస్తారు. ఈ నెల 8న 10 వన్‌స్టాప్‌లు ప్రారంభిస్తారు. మహిళలకు ప్రారంభించే ఆ కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు వరాలు ప్రకటించారు. ఈ నెల 8న మహిళా దినోత్సవం రోజు జరిగే బహిరంగ సభ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటనలు చేయనున్నారు. అలాగే మహిళల సంరక్షణ కోసం ఉమ్మడి జిల్లాల లెక్కలో వన్‌స్టాప్ సెంటర్లు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరో 10 వన్‌స్టాప్ సెంటర్లను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 8న ప్రారంభిస్తారు. టెక్కలి (శ్రీకాకుళం జిల్లా), రంపచోడవరం (పోలవరం జిల్లా), తిరువూరు (ఎన్టీఆర్), తణుకు (పశ్చిమగోదావరి), తుళ్లూరు (గుంటూరు), మాచర్ల (పల్నాడు), మార్కాపురం (మార్కాపురం), కుప్పం (చిత్తూరు),మదనపల్లె (అన్నమయ్య), ఆదోని (కర్నూలు) ల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఈ వన్‌స్టాప్ సెంటర్లను అద్దె భవనాల్లో ప్రారంభిస్తారు.. ఆ తర్వాత నిర్మాణాలు పూర్తి చేస్తారు. ఈ నిర్మాణాలను కేంద్రం ఇచ్చిన రూ.6 కోట్ల గ్రాంటుతో పూర్తి చేస్తారు.ఈ నెల 8న మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 23 వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ కోసం ప్రత్యేకంగా యాప్‌ను చంద్రబాబు ఆవిష్కరిస్తారు. ఈ యాప్ సాయంతో హాస్టల్స్‌లో ఎలాంటి సౌకర్యాలు, వసతి అందుబాటులో ఉన్నాయో తెలుసుకుని నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది. అంతేకాదు కొత్తగా మరో 30 వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్‌ను ఏర్పాటు చేయనున్నారు.. దీనిపై కూడా ప్రకటన ఉంటుందని చెబుతున్నారు. వీటితో పాటుగా డ్వాక్రా మహిళలకు సంబంధించి.. మన డబ్బులు- మన లెక్కలు యాప్, 'స్వయం' బ్రాండింగ్‌ను కూడా ప్రారంభిస్తారు.ఏపీ ప్రభుత్వం వెదురు, మునగ సాగును ప్రోత్సహిస్తోంది.. దీని కోసం ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేయనుంది. రంపచోడవరంలో రూ.65 లక్షలతో వెదురు ప్రాసెసింగ్ ప్లాంట్, చిత్తూరులో రూ.70 లక్షలతో ఏర్పాటు చేయనున్న మునగ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్ శంకుస్థాపన చేయనున్నారు. విజయవాడ, విశాఖపట్నంలో నిర్మించనున్న ప్రాంతీయ శిక్షణ కేంద్రాలను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. అలాగే 5 తృప్తి క్యాంటీన్లను కూడా సీఎం ప్రారంభిస్తారు. మహిళా సాధికారత కల్పన కోసం ఎన్ఈసీసీ, ఐఎస్‌బీ, అమృత్ యూనివర్సిటీ సహా పలు సంస్థలతో సెర్ప్, మెప్మా ఒప్పందాలు చేసుకుంటాయి. అంతేకాదు మహిళా దినోత్సవం సందర్భంగా.. డ్వాక్రా మహిళల కోసం ఎన్టీఆర్ కళ్యాణలక్ష్మి, ఎన్టీఆర్ విద్యాలక్ష్మి పథకాలను కూడా ప్రారంభించనున్నారు. ఈ రెండు పథకాల కింద డ్వాక్రా మహిళలకు రూ.10 వేల నుంచి రూ. లక్ష వరకు రుణాలు ఇస్తారు. ఈ రుణాలను పావలా వడ్డీకే అందజేయనున్నారు. మొత్తం మీద మహిళా దినోత్సవం రోజు మహిళలకు ప్రభుత్వం శుభవార్తలు చెప్పింది.

# అమరావతికి మరో ప్రతిష్టాత్మక విద్యాసంస్థ.. తక్కువ ఫీజులతో సీబీఎస్ఈ స్కూల్, వివరాలివే




అమరావతి :అమరావతిలో డీఏవీ సీబీఎస్ఈ స్కూల్ ప్రవేశాలు మొదలవుతున్నాయి. డీఏవీ అమరావతి విద్యాలయం పేరుతో ప్రారంభమయ్యింది. తక్కువ ఫీజులతో సీబీఎస్ఈ స్కూల్లో చదువుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఈ స్కూల్‌లో అన్ని గ్రామాల రైతులతో పాటుగా రైతు కూలీల పిల్లలకు మొదట ప్రాధాన్యం ఇస్తారు.. ఆ తర్వాత మిగిలినవారికి అవకాశం కల్పిస్తారు. స్కూల్ అడ్మిషన్లు, అలాగే ఫీజులకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి మరో ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఏర్పాటవుతోంది. దేశంలో టాప్ 10 సీబీఎస్ఈలో స్కూల్స్‌లో ఒకటిగా ఉన్న డీఏవీ.. అమరావతికి వచ్చింది. ఈ డీఏవీ స్కూల్‌ను చెన్నైకు చెందిన ప్రముఖ వేదృత గ్రూప్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అమరావతిలో రైతుల భాగస్వామ్యంతో డీఏవీ విద్యాసంస్థ ఏర్పాటైంది. డీఏవీ అమరావతి రైతు విద్యాలయం పేరుతో 2026-2027 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు మొదలవుతున్నాయి. ఈ స్కూల్‌లో నర్సరీ, ఎల్‌కేజీ నుంచి ఐదో తరగతి వరకు ప్రవేశాలు ఉంటాయి. డీఏవీ అమరావతి విద్యాలయంలో దయానంద్ ఆంగ్లో- వేదిక్ విద్యావిధానంలో నిర్వహిస్తారు. అమరావతిలో డీఏవీ విద్యా సంస్థ ప్రతినిధులు తుళ్లూరులో పర్యటించారు. అక్కడ అమరావతి ఎడ్యుకేషనల్, కల్చరల్ అకాడమీ సభ్యులతో సమావేశం అయ్యారు.. పలు కీలక అంశాలపై చర్చించారు.ఏపీ ప్రభుత్వం డీఏవీ అమరావతి రైతు విద్యాలయం కోసం నెక్కల్లు సమీపంలో 3 ఎకరాలు కేటాయించిందని ప్రతినిధులు తెలిపారు. మంత్రినారాయణ, తాడికొండ ఎమ్మెల్యే ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌లు ఈ స్కూల్ ఏర్పాటు కోసం సహకారం అందించారని గుర్తు చేశారు. అమరావతి రైతు విద్యాలయాన్ని ప్రస్తుతానికి తుళ్లూరులో ఉన్న తాత్కాలిక భవనంలో నిర్వహిస్తామని తెలిపారు. కొత్త భవనాలను 25 వేల మంది విద్యార్థులు చదువుకునేలా నిర్మిస్తామని చెబుతున్నారు. అమరావతిలో ఏర్పాటుచేయబోతున్న స్కూల్‌లో అత్యుత్తమైన విద్యను అందిస్తామంటున్నారు. అమరావతిలోని స్కూల్ అడ్మిషన్లలో ముందుగా రైతులు, రైతు కూలీల పిల్లలకు ప్రాధాన్యం ఇస్తారు. ఆ తర్వాత సీట్లు మిగిలితే ఇతరులకు కేటాయిస్తారు.డీఏవీ అమరావతి రైతు విద్యాలయంలో తక్కువ ఫీజులతో, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఉన్నత విద్యను అందిస్తామంటున్నారు. నైతిక విలువలు, ఆధ్యాత్మికతతో కూడిన విద్యను అందించడమే లక్ష్యం అంటున్నారు. ఈ స్కూల్‌లో విద్యార్థులతో ప్రతిరోజూ వేదపారాయణం, హోమాలతో పాటు భగవద్గీతకూడా చదివిస్తామని చెబుతున్నారు. డీఏవీ స్కూల్స్ 1970లో ప్రారంభించగా.. దేశవ్యాప్తంగా 53 వేల మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. ఇప్పుడు అమరావతిలో కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. మొత్తం మీద అమరావతిలో డీఏవీ అమరావతి రైతు విద్యాలయం తక్కువ ఫీజులతో చదువుకునే అవకాశం కల్పిస్తున్నారు. 2026-2027 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలకు అవకాశం ఇస్తున్నారు.. ఈ ఏడాది డీఏవీ స్కూల్ ఫీజుల విషయానికివస్తే.. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీకి రూ.30,000గా నిర్ణయించారు. ఒకటో తరగతి నుంచి మూడో తరగతి వరకు రూ.35,000గా ఫిక్స్ చేశారు. 4, 5 తరగతులకు రూ.40,000 వరకు నిర్ణయించారు. ఈ స్కూల్ రూ.20 కోట్లతో ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఇప్పటికే రూ.10 కోట్ల వరకు చందాలు రాగా.. మరో రూ.10 కోట్లతో నిర్మాణం చేపట్టనున్నారు.

# విశాఖపట్నంలో ఫ్రీ షాప్ గురించి తెలుసా.. ఇక్కడన్నీ ఉచితమే, మీరు వెళ్లి తీసుకెళ్లొచ్చు



అమరావతి : విశాఖపట్నంలో ఫ్రీ షాపు పేరుతో ఆదివారం అందుబ్బటులో ఉంటుంది. ఇక్కడ ఎవరైనా ఉచితంగా బట్టలతో పాటుగా మిగిలిన వస్తువుల్ని తీసుకెళ్లొచ్చు. దాతల సాయంతో ఇక్కడ దుస్తులతో పాటుగా మరికొన్ని వస్తువులు సమకూరుస్తున్నారు. ప్రతి ఆదివారం ఈ షాపుకు వెళ్లి తీసుకునేల ఏర్పాటు చేశారు. ఇద్దరు దంపతులు ఈ వినూత్న ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా.. స్నేహితులు, కొందరు దాతలు సాయంతో విజయవంతంగా కొనసాగిస్తున్నారు.విశాఖపట్నంలో ఫ్రీ షాప్ ఉందని మీకు తెలుసా.. ఇక్కడ లభించేవన్నీ పూర్తిగా ఉచితం. మీరు వింటున్నది నిజమే.. ఈ షాపులో అన్ని ఫ్రీగా తీసుకెళ్లొచ్చు. నగరానికి చెందిన విజయ్, నీరజ దంపతులు మరికొందరితో కలిసి ఫ్రీ షాప్ పేరుతో సరికొత్త ఆలోచన చేశారు. గతేడాది సెప్టెంబర్ నెలలో షాపును ప్రారంభించిన సంగతి తెలిసిందే. వీరికి దాతలు, స్నేహితుల నుంచి సహకారం అందించారు. సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతుండటంతో దాతలు కూడా ముందుకు వస్తున్నారు.. వారికి తోచిన విధంగా సాయం అందిస్తున్నారు. ఈ ఫ్రీ షాప్ ద్వారా ఇప్పటివరకు 3వేల మందికిపైగా దుస్తులు, ఇతర వస్తువులు అందజేశారు.విశాఖపట్నం అక్కయ్యపాలెంలో ఉన్న పోర్టు స్టేడియం వెనుక విజయ్, నీరజ దంపతుల ఇల్లు ఉంది.. అక్కడ చిన్న గదిలో ఈ ఫ్రీ షాప్ ప్రారంభించారు. ఈ షాపు ప్రతి ఆదివారం ఉదయం 9 గంటలకు ఓపెన్ చేస్తారు.. అక్కడికి స్థానికులు వచ్చి అవసరమైన వాటిని తీసుకెళతారు. ఈ షాపునకు వెళ్లిన సమయంలో ఎవరిని ఏమీ అడగాల్సిన అవసరం కూడా లేదు.. అక్కడ ఉన్న వస్తువుల్లో ఏదైనా తీసుకెళ్లొచ్చు. ఫ్రీ షాపులో దుస్తులు, వంట వస్తువులు, ఫ్యాన్లు, షూస్, ఎలక్ట్రిక్ వస్తువులు వంటివి అందుబాటులో ఉంటాయి. ప్రతి ఆదివారం ఈ ఫ్రీ షాపునకు వచ్చి అవసరమైన వస్తువుల్ని తీసుకెళ్లొచ్చు.అంతేకాదు ఈ ఫ్రీ షాపుకోసం దాతలు దుస్తులు, వస్తువులు తీసుకొచ్చి ఇస్తున్నారు. కొంతమంది ఫ్రీ షాపు దగ్గరకు వచ్చి అందజేస్తుండగా.. దాతల దగ్గరకు వెళ్లి కూడా వీటిని సేకరిస్తున్నారు. కొంతమంది పార్శిల్స్ ద్వారా ఫ్రీ షాపు దగ్గరకు పంపిస్తున్నారు. ఇలా షాపు కోసం పంపిన వస్తువుల్ని కేటగిరీగా విభజిస్తారు. పిల్లలు, మహిళలు, పురుషులకు వేరు చేస్తారు. ఆ తర్వాత వస్త్రాలను ఉతికిస్తారు, ఇస్త్రీ చేసి షాపులో అందుబాటులో ఉంచుతారు. ఈ పనుల్ని వారంలో ఒకరోజు పూర్తిచేస్తారు.. విజయ్, నీరజ దంపతులకు 15మంది సాయం అందిస్తున్నారు. ఆదివారం షాపు ఓపెన్ చేయడంతో పాటుగా రెండో శనివారం రోజు అవసరంలో ఉన్నవారికి దుస్తులు, వస్తువుల్ని ఇంటి దగ్గరికే తీసుకెళ్లి సాయం చేస్తున్నారు. మార్చి నెలలో మల్కాపురంలో వెయ్యిమందికి అందించాలని టార్గెట్ పెట్టుకున్నారట. దాతలు ఎవరైనా దుస్తులు, ఇతర వస్తువుల్ని తీసుకొచ్చి ఫ్రీ షాపునకు అందజేయొచ్చు.

# తిరుపతి, చెన్నై వెళ్లేవారికి ఊరట.. కొత్త నేషనల్ హైవే 565 పనులు పూర్తి.. ట్రాఫిక్ ఫ్రీ జర్నీ



అమరావతి : ఏపీలో మరో జాతీయ రహదారి పనులు పూర్తయ్యాయి. నేషనల్ హైవే 565 అందుబాటులోకి వచ్చింది. తెలంగాణ నుంచి తిరుపతి, చెన్నై వైపు వెళ్లేవారికి ఊరట దక్కింది. అంతేకాదు శ్రీశైలం వెళ్లే భక్తులకు కూడా అనుకూలంగా ఉంటుంది. ఈ జాతీయ రహదారిని 20 కిలోమీటర్లు రెండు వరుసలుగా విస్తరించారు. భారీ వాహనాలు ఈ హైవే మీదుగా దూసుకెళుతున్నాయి. తెలంగాణలో నకిరేకల్ నుంచి తిరుపతి జిల్లా ఏర్పేడుకు కనెక్ట్ అవుతోంది.ఏపీలో మరో నేషనల్ హైవే అందుబాటులోకి వచ్చింది. తెలంగాణ వైపు నుంచి చెన్నై వైపు వెళ్లేవారికి ఊరట దక్కింది. తెలంగాణ నకిరేకల్ ఏరియా నుంచి తిరుపతి జిల్లా ఏర్పేడు దగ్గర చెన్నై మార్గాన్ని కనెక్ట్ చేసే హైవే 565 అందుబాటులోకి వచ్చింది. ఈ హైవే తెలంగాణ నుంచి పల్నాడు మీదుగా తిరుపతి, చెన్నై వెళ్లేవారికి అనుకూలంగా ఉంటుంది. పల్నాడు జిల్లా మీదుగా వెళుతుండటంతో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి దోహదపడనుంది. ఈ హైవేను నల్గొండజిల్లా నకిరేకల్ నుంచి తిరుపతి జిల్లా ఏర్పేడు వరకు రెండు వరుసలుగా విస్తరించారు. పల్నాడు జిల్లా నుంచి ప్రకాశం జిల్లా వరకు 20 కిలోమీటర్ల రోడ్డును 10 మీటర్ల వెడల్పుతో విస్తరించారు.నాగార్జున సాగర్ దగ్గర ఈ నేషనల్ హైవే 565 ఏపీలోకి ఎంటర్ అవుతుంది. అక్కడి నుంచి పల్నాడు జిల్లా మాచర్ల, మార్కాపురం జిల్లాలోని పొదిలి, కనిగిరి మీదుగా తిరుపతి జిల్లా జిల్లా వెంకటగిరి మీదుగా తిరుపతి జిల్లా ఏర్పేడు దగ్గర ముగుస్తుంది. ఈ హైవేతో తెలంగాణ ప్రాంతం నుంచి శ్రీశైలం వెళ్లే భక్తులకు కూడా అనుకూలంగా ఉంటుంది. అలాగే తిరుపతి, చెన్నై వెళ్లేవారికి కూడా చాలా కీలకం అని చెప్పాలి. నాగార్జునసాగర్ వెళ్లేవారికి కూడా అనుకూలమైన హైవే. పర్యాటకులకు కూడా ఉపయోగంగా ఉంటుంది అంటున్నారు.అంతేకాదు పల్నాడు జిల్లా నుంచి మిర్చిని గుంటూరు యార్డుకు తీసుకెళతారు.. ఆ తర్వాత విదేశాలకు ఎగుమతి చేస్తారు. ఈ హైవే అందుబాటులోకి రావడంతో ఈ మిర్చి ఎగుమతి కూడా సులభంగా ఉంటుంది. ఎందుకంటే నడికుడి మార్కెట్ యార్డులో మిర్చిని విక్రయిస్తే అక్కడి నుంచి నేరుగా చెన్నైకు తీసుకెళ్లొచ్చు అంటున్నారు. పల్నాడు జిల్లాలోసిమెంట్ పరిశ్రమలు ఉన్నాయి.. అక్కడి నుంచి సిమెంట్ తమిళనాడు, తెలంగాణకు తరలించడానికి వీలు కలుగుతుంది. అలాగే సిమెంట్ పరిశ్రమలకు అవసరమైన ముడిసరుకును కూడా ఈజీ రవాణా చేయొచ్చు.తెలంగాణ వైపు నుంచి పల్నాడు జిల్లా మాచర్లకు నేషనల్ హైవే 565, గుంటూరు వైపు నుంచి 167ఏడీ హైవే కనెక్ట్ చేస్తోంది. దీంతో ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందంటున్నారు. పల్నాడు జిల్లా దావుపల్లి నుంచి ప్రకాశం జిల్లా మల్లపాలెం మధ్య 20.294కిలోమీటర్లు హైవేను 10 మీటర్లు వెడల్పుతో రెండు వరుసలుగా విస్తరించారు. రెండు ముఖ్యమైన వంతెనలు ఉన్నాయి.. 11 చిన్న బ్రిడ్జిలు ఉన్నాయి. రూ.393.61 కోట్లతో పనులు పూర్తి చేశారు. మొత్తం మీద ఏపీలో నేషనల్ హైవే ప్రాజెక్టుల పనులు వేగవంతం చేసి పూర్తి చేస్తున్నారు. ఇప్పుడు నేషనల్ హైవే 565తో తెలంగాణ నుంచి పల్నాడు ప్రాంతం మీదుగా తిరుపతి, చెన్నై వెళ్లేవారికి ఊరట దక్కింది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

## లీటర్ పెట్రోల్ రూ.500 అవుతుందంటూ వార్తలు.. పెట్రోల్ బంకు వద్ద భారీ క్యూ



హైదరాబాద్: లీటర్ పెట్రోల్ రూ.500 అవుతుదంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా చమురు ధరలు పెరుగుతాయంటూ కొందరు ప్రచారం చేస్తున్నారు. ఆ వార్తలు నిజమని నమ్మిన కొందరు హైదరాబాద్ పాతబస్తీ యువకులు పెట్రోల్ బంకుల ఎదుట బారులు తీరారు. గంటల తరబడి క్యూలైన్లలో నిల్చొని పెట్రోల్ నింపుకున్నారు.ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధం, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల కారణంగా గల్ఫ్ దేశాల నుంచి ఇండియాకు రావాల్సిన క్రూడ్ ఆయిల్ షిప్పులు ఎక్కడికక్కడ ఆగిపోయ్యాయి. దీంతో రానున్న రోజుల్లో పెట్రోల్ బంకులు మూతపడతాయని, లీటర్ పెట్రోల్ ధర ఏకంగా రూ.500 వరకు పెరుగుతుందని పుకార్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా.. హైదరాబాద్ పాతబస్తీలోనూ ఈ న్యూస్ వైరల్ అయింది. దీంతో ఆ వార్తలను నమ్మిన పలువురు యువకులు.. పెద్ద ఎత్తున పెట్రోల్ బంకుల వద్దకు చేరుకున్నారు. వాహనాలు ఫుల్ ట్యాంక్ చేయించుకునేందుకు బారులు తీరారు. అందుకు సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. ఆ వీడియోలో యువకులు పెద్ద ఎత్తున బైకులు, బాటిళ్లలో పెట్రోల్ కోసం బంక్‌లో క్యూ కట్టడం కనిపించింది. గంటల తరబడి క్యూ లైన్లలో నిల్చొని పెట్రోల్ పోయించుకున్నారు.కాగా, పెట్రోల్ ధరల పెంపుపై వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని కొందరు నెటిజన్లు కొట్టిపారేస్తున్నారు. ఇరాన్- ఇజ్రాయెల్, అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో చమురు ధరలు పెరుగుతాయనేది పూర్తిగా అవాస్తవం అని అంటున్నారు. కొందరు కావాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని చెబుతున్నారు. కొందరు కావాలనే చేసే తప్పుడు ప్రచారాల కారణంగా ప్రజలు ఒక్కసారిగా పెట్రోల్ బంకుల వద్దకు చేరుకోవడంతో అనవసరమైన రద్దీ ఏర్పడుతోందని దాని కారణంగా సామాన్య వాహనదారులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పలువురు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే ప్రభుత్వ వర్గాలు, అధికారిక చమురు సంస్థలు పెట్రోల్ సరఫరా నిలిపివేత, ధరల పెంపుపై ఎటువంటి ప్రకటన చేయలేదని ప్రజలు గమనించాలని చెబుతున్నారు. ఇటువంటి అసత్య ప్రచారాలు, వార్తలను సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని అంటున్నారు. ఏదైనా సమాచారం ఉంటే అధికారిక వార్తా సంస్థల ద్వారా ధృవీకరించుకోవాలని కోరుతున్నారు. అనవసరంగా భయాందో ళనలకు గురై పెట్రోల్ ఎక్కువగా నిల్వ చేసుకోవడం వల్ల కృత్రిమ కొరత ఏర్పడే ఛాన్స్ ఉందని అంటున్నారు.

## తెలంగాణలో జనాభా లెక్కల సేకరణ.. మే 11 నుంచి ఇళ్ల గణన: సీఎస్



హైదరాబాద్: తెలంగాణలో 2027 జనాభా లెక్కల సేకరణ మొదటి దశను మే 11 నుండి జూన్ 9 వరకు నిర్వహించాలని సీఎస్ కె రామకృష్ణారావు ఆదేశించారు. దేశంలోనే తొలిసారిగా ఈ ప్రక్రియ పూర్తి డిజిటల్ విధానంలో.. మొబైల్ యాప్ ద్వారా జరగనుంది. పౌరులు తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే సెల్ఫ్-ఎన్యూమరేషన్ సౌకర్యం కూడా కల్పించారు.కేంద్రం దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన జనగణన ప్రక్రియలో భాగంగా.. తెలంగాణలో మొదటి దశ పనులను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు రేవంత్ ప్రభుత్వం రెడీ అవుతోంది. మే 11 నుంచి జూన్ 9 వరకు రాష్ట్రంలోని ప్రతి ఇల్లు, కట్టడాల వివరాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తాజాగా అధికారులను ఆదేశించారు. మంగళవారం (మార్చి 3) సెక్రటేరియట్‌లో అన్ని శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఆయన.. కీలక మార్గదర్శకాలను విడుదల చేశారు. జనాభా లెక్కల విభాగం రాష్ట్ర సంచాలకురాలు భారతీ హోళికెరితో కలిసి ఆయన ఇళ్ల లెక్కింపు ప్రక్రియపై సుదీర్ఘంగా చర్చించారు.ఇక ఈసారి జనాభా లెక్కల సేకరణలో ఒక చారిత్రాత్మక మార్పు చోటుచేసుకోబోతోంది. దేశ చరిత్రలోనే మొదటిసారిగా ఈ ప్రక్రియను పూర్తిస్థాయి డిజిటల్ విధానంలో కొనసాగించనున్నారు. క్షేత్రస్థాయిలో డేటా సేకరించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ అప్లికేషన్‌ను సైతం వినియోగించనున్నారు. జనభాను లెక్కించే సిబ్బంది నేరుగా తమ స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా వివరాలను నమోదు చేస్తారు. దీనివల్ల సమాచారం అత్యంత వేగంగా, కచ్చితత్వంతో కేంద్రీకృత వ్యవస్థకు చేరుతుంది. ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా, పౌరులు తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునే సెల్ఫ్-ఎన్యూమరేషన్ సౌకర్యాన్ని సైతం సర్కార్ ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ మే 11కి 15 రోజుల ముందే ప్రారంభమవుతుందని సీఎస్ కె. రామకృష్ణారావు వెల్లడించారు.క్షేత్రస్థాయిలో వివరాల సేకరణ సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావుండకూడదని కలెక్టర్లను సీఎస్ హెచ్చరించారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, మండలం భౌగోళిక సరిహద్దులను పక్కాగా నిర్ధారించుకోవాలన్నారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ఇల్లు, నివాసం, మారుమూల కుగ్రామం లేదా పట్టణ మురికివాడను కూడా ఈ జాబితా నుంచి మినహాయించకూడదన్నారు. ప్రతి కట్టడం వివరాలు తప్పనిసరిగా రికార్డుల్లోకి ఎక్కాలని సీఎస్ స్పష్టం చేశారు. ఈ భారీ కార్యక్రమం విజయవంతం కావడానికి గణకులు, పర్యవేక్షకులకు ముందస్తుగా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.రాష్ట్రస్థాయి అధికారుల నుంచి గ్రామస్థాయి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరి బాధ్యతలను రాష్ట్ర సంచాలకురాలు భారతీ హోళికెరి వివరించారు. డేటా సేకరణ కోసం రూపొందించిన మొబైల్ యాప్‌ల పనితీరు, బ్యాకెండ్ పర్యవేక్షణ విధానాలు, డేటా భద్రతకు సంబంధించి అనుసరిస్తున్న అధునాతన డిజిటల్ వ్యవస్థల గురించి ఆమె ప్రజెంటేషన్ ఇచ్చారు. సాంకేతికతను జోడించడం ద్వారా జనాభా లెక్కల సేకరణలో పారదర్శకత పెరుగుతుందని.. భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు ఇది ఎంతగానో దోహదపడుతుందని అధికారులు చెబుతున్నారు.

## టీటీడీ ఛైర్మన్‌కు కోర్టులో ఊరట.. 'సత్యం చివరకు గెలుస్తుంది' అంటూ బీఆర్ నాయుడు ట్వీట్



హైదరాబాద్:హైదరాబాద్ కోర్టులో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడికి రిలీఫ్ దక్కింది. ఇటీవల సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై ఆయన కోర్టును ఆశ్రయించారు.. ఈ మేరకు కోర్టు విచారణ జరిపి గ్యాగ్ ఆర్డర్ జారీ చేసినట్లు బీఆర్ నాయుడు ట్వీట్ చేశారు. కోర్టు వెంటనే తనపై ఆధారాలు లేకుండా జరుగుతున్న కథనాలను ప్రసాం చేయకూడదని కోర్టు ఆదేశాలు ఇచ్చింది అన్నారు.టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడికి కోర్టులో ఊరట దక్కింది. తనపై కొందరు విషప్రచారం చేస్తున్నారని.. వెంటనే ఆ ప్రచారాన్ని నిలిపివేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఈ విషయాన్ని సోషల్ మీడియాలో వెల్లడించారు. 'టీటీడీ ఛైర్మన్‌గా నాపై జరుగుతున్న విషప్రచారంపై గౌరవనీయ హైదరాబాద్ కోర్టు గ్యాగ్ ఆర్డర్ జారీ చేయడం జరిగింది. నాపై ఆధారరహిత, దుష్ప్రచార కథనాలను ఇకపై ప్రసారం లేదా ప్రచారం చేయకూడదని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే ప్రచురితమైన కథనాలను తక్షణమే తొలగించాలని కూడా పేర్కొంది' అన్నారు.'అలాగే గూగుల్, ట్విట్టర్ (ఎ), ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్ డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లకు సంబంధిత కంటెంట్‌ను డౌన్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. తిరుమల ప్రతిష్టను దెబ్బతీయాలనే కుట్రలో భాగంగా, ఏఐ మరియు మార్ఫింగ్ వీడియోల ద్వారా నాపై దుష్ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయి. సత్యం చివరకు గెలుస్తుంది. ధర్మం వైపు నిలబడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు' అంటూ బీఆర్ నాయుడు ట్వీట్ చేశారు.కొంతమంది సోషల్ మీడియాలో నకిలీ డీప్ ఫేక్ వీడియోలతో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ నాయడు అంటున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను దిగజార్చేలా.. తనను వ్యక్తిగతంగా అప్రతిష్ట పాలు చేసేందుకు ఇలా ప్రచారం చేస్తున్నారు అన్నారు. ఏఐ సాంకేతికతతో తన రూపం అనుకరించే విధంగా వీడియోలు తయారు చేసి ప్రచారం చేస్తున్నారని చెప్పుకొచ్చారు.'ఈ కంటెంట్ మొత్తం అసత్యమైనది, వక్రీకరించినది.. ఇది టీటీడీ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు పన్నిన పథకం. దీని వెనుక రాజకీయ దురుద్దేశం ఉంది. వైసీపీ కి చెందిన కొందరు ఈ తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నారు. దీనిపై నేను చట్ట ప్రకారం ముందుకెళ్తాను.. నాపై సోషల్ మీడియాలో సాగుతున్న దుష్ప్రచారం వెనుక ఉన్న కుట్ర ను తేల్చాలని సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాను. నా వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ టీటీడీ ప్రతిష్టను దెబ్బతీస్తున్న వ్యక్తులను, దుష్ట శక్తులను వదిలేది లేదు' అంటూ స్పందించారు. ఆ వెంటనే కోర్టును ఆశ్రయించగా.. ఊరట దక్కింది.


## మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు పేరుతో బీఆర్ నాయుడిపై పోస్ట్.. పోలీసులకు జనసేన ఫిర్యాదు

అమరావతి :టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిపై మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు పేరుతో ఓ ట్వీట్ వైరల్ అయ్యింది. ఈ మేరకు జనసేన పార్టీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాదెండ్ల పేరుతో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. వారిపై చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నేతలు పోలీసుల్ని కోరారు. నాదెండ్ల పేరుతో అసలు సోషల్ మీడియా అకౌంట్లు లేవని జనసేన పార్టీ నేతలు చెబుతున్నారు.మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు పేరుతో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని జనసేన పార్టీ చెబుతోంది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిపై నాదెండ్ల భాస్కరరావు ట్వీట్ చేసినట్లుగా ఫేక్ పోస్ట్ సృష్టించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుంటూరుజిల్లా తెనాలి వన్‌టౌన్ పోలీసులకు తెనాలికి చెందిన వెనిగళ్ల నారాయణరావు, జనసేన నేతలు ఫిర్యాదు చేశారు.నాదెండ్ల భాస్కరరావు పేరుతో పోస్టులు పెట్టిన అకౌంట్ ఫేక్ అని.. దానిని సృష్టించినవారిపై చర్యలు తీసుకోవాలని పోలీసుల్ని కోరారు. వయోభారంతో నాదెండ్ల భాస్కరరావు సోషల్ మీడియాల్లో యాక్టివ్‌గా లేరని.. పోస్టులు పెట్టడం కూడా ఆయనకు తెలియదన్నారు. అయినా సరే ఆయన పేరుతో పోస్టులు పెట్టడం దారుణమన్నారు. జనసేన నేతల ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని.. త్వరలో ఈ సోషల్ మీడియా ఫేక్ అకౌంట్ల వెనకున్న వారిని కనిపెడతామని పోలీసులు తెలిపారు.తన తండ్రి నాదెండ్ల భాస్కరరావు పేరుతో జరుగుతున్న ప్రచారంపై కుమారుడు మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. నకిలీ సోషల్ మీడియా ఖాతాతో తప్పుడు చేయడం దారుణమన్నారు. తాత్కాలికంగా అబద్ధాలతో తప్పుడు ప్రచారం చేయాలనుకున్నా.. ఎక్కువ కాలం ఇవన్నీ దాగవు అన్నారు. ఈ వివాదంలోకి కొందరు మహిళల్ని లాగారని.. చివరికి తన తండ్రి పేరుతో ఫేక్ అకౌంట్‌తో అబద్ధాలను వివాదాస్పద పోస్టులతో ప్రచారం చేస్తున్నారన్నారు. ఇవన్నీ చూస్తుంటే వారు ఎంత బరితెగించారో అర్థమవుతుందన్నారు. తిరుమల శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి అంశాన్ని పక్కదారి పట్టించేందుకు సోషల్ మీడియాలో విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సోషల్ మీడియా, సాంకేతికత విషయంలో ప్రజలు ఎంతో అప్డేట్ అయ్యారని.. ఏది నిజమో, ఏది ఫేక్ తెలుసుకోగలిగే పరిస్థితిలో



ఉన్నారన్నారు మంత్రి మనోహర్. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేద్దామనుకున్నా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. తన తండ్రి నాదెండ్ల భాస్కరారావు వయస్సుకు గౌరవం ఇవ్వకుండా.. ఇలా ఫేక్ అకౌంట్‌ను సృష్టించడం దారుణమన్నారు. ఇవీన్న చూస్తుంటే.. రాబోయే రోజుల్లో ఎంతటి తప్పుడు ప్రచారాలు చేసేందుకైనా వెనకాడరన్నారు. ప్రజలు ఈ విషయాలను గమనించాలని.. ఇలా ఈ ఫేక్ అకౌంట్లు, ఫేక్ వీడియోలతో విష ప్రచారం చేసేవారిని వదిలే ప్రసక్తిలేదు' అని మంత్రి మనోహర్ హెచ్చరించారు.

## జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వీడియోల ఎపిసోడ్.. మహిళకు ఊరట, హైకోర్టులో బెయిల్




అమరావతి : రైల్వేకోడూరు జనసేన పార్టీ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఎపిసోడ్‌లో ఆరోపణలు చేసిన మహిళకు హైకోర్టులో ఊరట దక్కింది. ఎమ్మెల్యేను బెదిరించారని తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో నమోదైన కేసులో ఏపీ హైకోర్టు షరతులతో కూడిన ముందస్తు బెయిలు మంజూరు చేసింది. బెయిల్ షరతుల్ని పాటించాలని.. ఒకవేళ పాటించకపోతే బెయిల్ రద్దుకు పోలీసులు కోర్టును ఆశ్రయించొచ్చని తెలిపింది.తిరుపతి జిల్లా రైల్వేకోడూరు జనసేన పార్టీ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పై ఆరోపణలు చేసిన మహిళకు హైకోర్టులో ఊరట దక్కింది. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మహిళపై తల్లి చేసిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసులో ఆమెకు హైకోర్టు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. పోలీసుల విచారణకు అందుబాటులో ఉండాలని.. సాక్షుల్ని బెదిరించడం, ప్రభావితం చేయకూడదని కోర్టు షరతుల్లో పేర్కొంది. కోర్టు అనుమతి తీసుకోకుండా జిల్లా దాటి వెళ్లకూడదని.. పాస్‌పోర్టు కోర్టులో అప్పగించాలని ఆదేశించింది.. పాస్‌పోర్టు లేకపోతే అఫిడవిట్ సమర్పించాలని ఆదేశించింది.ఒక వారంలో మెజిస్ట్రేట్ ముందు హాజరై రూ.20 వేలతో రెండు పూచీకత్తు సమర్పించాలని ఆదేశించింది. పోలీసులు ఈ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసేవరకు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో ముందు ప్రతి శనివారం హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. పాస్‌పోర్ట్‌ను కోర్టులో అప్పగించాలి. పాస్‌పోర్ట్ లేకుంటే ఆమేరకు అఫిడవిట్ వేయాలని సూచించింది. ఒకవేళ ఆమె షరతుల్ని ఉల్లంఘిస్తే పోలీసులు బెయిల్ రద్దుకు చర్యలు తీసుకోవచ్చని తెలిపింది.ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తల్లి ఆరోపణలు చేసిన మహిళపై పోలీసులకు ఫిర్యాదుచేశారు. మహిళ తన కుమారుడు, కుటుంబసభ్యులతో పరిచయం పెంచుకున్నారన్నారు. ఏకంగా రూ.25 కోట్లు డిమాండ్ చేసిందని.. ఆమె తన కుమారుడ్ని బెదిరించారని, కుట్ర చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ డబ్బులు ఇవ్వకపోతే సోషల్ మీడియాలో ప్రచారం చేస్తానని బెదిరించినట్లు ఆరోపించారు. ఈ మేరకు రైల్వే కోడూరు పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన కోర్టు షరతులతో ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.జనసేన పార్టీ రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై ఓ మహిళ లైంగిక దాడి, మోసం చేశారంటూ సంచలన ఆరోపణలు చేశారు. ఆమె అరవ శ్రీధర్‌తో ప్రైవేట్‌గా మాట్లాడినట్లుగా కొన్ని వీడియోలను విడుదల చేసిన సంగతి తెలిసిందే. తనకు న్యాయం చేయాలంటూ ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు జనసే పార్టీ ఈ ఆరోపణలపై విచారణ చేసేందుకు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ శ్రీధర్‌ను ప్రశ్నించింది. బాధితురాలు చేసిన ఆరోపణలు, వాట్సాప్ చాటింగ్ వ్యవహారంపై ఆరా తీశారు. తనపై వచ్చిన ఆరోపణలకు జనసేన పార్టీ ఏర్పాటు చేసిన కమిటీకి వివరణ ఇచ్చానన్నారు ఎమ్మెల్యే అరవ శ్రీధర్. తమ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్నా సరే కట్టుబడి ఉంటానని.. అలాగే తనపై నమోదైన కేసులను చట్టపరంగానే ఎందుర్కొంటానని శ్రీధర్ చెబుతున్నారు.

# International Travel Becomes Costly Suddenly

International travel has suddenly become very expensive, and flights to the United States are now shocking many travelers. People who were planning to travel urgently are struggling to find affordable tickets. In just a few days, airfares have increased sharply, making travel difficult for families, students, and working professionals.The main reason for this sudden rise is the tense war situation in the Gulf region. After attacks on American military bases in several countries, the United States and Israel carried out counter strikes on Iran. This conflict has badly affected international flight operations, especially routes that depend on Gulf countries.Due to the security situation, major airports in the region, including Dubai and Abu Dhabi, were closed. These airports are important transit points for flights to the USA, Europe, and other countries. Once they shut down, thousands of passengers were left confused and stranded. Many flights were cancelled without clear information.Passengers tried to cancel or reschedule their tickets, but most airline websites were overloaded. Many people could not reach customer care numbers or airline officials for help. This created panic and frustration among travelers, especially those with urgent travel plans.With limited routes available, ticket prices on alternative airlines went up very fast. Some fares doubled, while others became three or four times more expensive. For example, business class tickets to the USA that usually cost much less are now being sold for extremely high prices. Even economy class tickets have become unaffordable for many people .Because of this situation, air travel has become uncertain and stressful. People are unsure whether their flights will operate or get cancelled at the last minute. Many travelers are delaying their plans and waiting for the situation to improve.The crisis has clearly shown how global conflicts can quickly disturb normal life. Airline networks depend on peaceful international cooperation, and when tensions rise, common people suffer the most.Until airports reopen and tensions reduce, travelers must be prepared for high prices, longer travel routes, and frequent delays. For now, international travel remains risky, costly, and unpredictable.



## Iran's IRGC Claims Control of Strait of Hormuz As Conflict Escalates To Day 5

The Middle East stands on the precipice of total regional war as the Islamic Revolutionary Guard Corps (IRGC) declared full control over the Strait of Hormuz this morning. In a defiant communiqué, Tehran warned that any vessel attempting to navigate the vital energy corridor risks immediate destruction by missiles or "stray drones."The announcement follows a series of high-stakes military strikes that have set the Persian Gulf ablaze, marking the fifth day of a rapidly expanding conflict triggered by the reported deaths of Supreme Leader Ayatollah Khamenei and other high-ranking officials in previous U.S.-Israeli strikes.The IRGC has officially launched Operation True Promise 4, a retaliatory campaign targeting U.S. and Israeli assets across West Asia. IRGC spokesmen claim to have hit "numerous sensitive and strategic targets" deep within Israeli territory, alongside a sweeping offensive against American interests in Qatar, the UAE, and Kuwait.In a major escalation at sea, the IRGC claims it successfu lly struck a U.S. destroyer in the Indian Ocean using a combination of Ghadr-380 ballistic missiles and Talaieh cruise missiles. The IRGC reports:The Talaieh cruise missile, a "smart" system with a 1,000-kilometer range, was reportedly used for its ability to change targets mid-flight.From Washington, President Donald Trump defended the decision to strike Iranian leadership, characterizing the Islamist regime as "mentally ill" and "crazy." Speaking at a Tuesday night press conference, the President claimed that three rounds of failed nuclear talks last month proved Tehran had no intention of abandoning its nuclear ambitions."If we didn't do what we're doing right now, you would've had a nuclear war," Trump stated. "These people are crazy-and if they had a nuclear weapon, they would've used it."The conflict's ripples are being felt across the Gulf. In the United Arab Emirates, Israel has initiated a covert extraction of its diplomatic staff. The Israeli Foreign Ministry confirmed the evacuation of non-essential personnel following two foiled "Iranian terror plots" targeting the embassy team.

Simultaneously, the theater of war has expanded to Saudi Arabia. The Saudi Defense Ministry reported today that its air defenses intercepted and destroyed:While Saudi officials have not officially named the source of the attacks, the timing aligns with the IRGC's regional counter-offensive. As the Strait of Hormuz remains effectively closed by Iranian threats, global energy markets are bracing for unprecedented volatility.

## OPT Delay To Job Loss: What's Really Happening?



It is already known that the United States immigration policies have become largely stagnated and piled up against the Indian community. Now we have another detrimental development on the same.Many international students in the United States are facing serious stress due to long delays in the processing of Optional Practical Training approvals. OPT allows F1 visa students to work legally in the US after completing their studies. However, recent delays by the U.S. Citizenship and Immigration Services are creating uncertainty for thousands of students.Several students have reported waiting for months to receive their Employment Authorization Document. Without this approval, they cannot legally start working, even if they already have job offers. In many cases, employers are unwilling to wait, leading to job offers being withdrawn. This has left students frustrated and financially strained after spending lakhs of rupees on their education in the US.Immigration experts say that processing backlogs and administrative issues are causing the slowdown. While premium processing is available for faster decisions, it comes at a high additional cost, which many students cannot afford. The situation is especially worrying for students in the STEM field, who depend on OPT to gain work experience and later apply for H1B visas. Any delay can disrupt long term career plans.Students are now urging authorities to speed up approvals and reduce uncertainty. For many, timely OPT processing is not just paperwork but the key to securing their future in America.

## Texas Mass Shooting: Freeze On H1B Visas?

It is already known that the situation is getting particularly detrimental in taxes after the recent mass shooting that happened. The deadly terror attack in Austin, Texas has once again sparked a fierce political debate in the United States over immigration policies.In the aftermath of the tragedy, several lawmakers have called for an immediate freeze on H1B visas and a temporary pause on certain immigration programs, arguing that stricter controls are necessary to ensure national security.The H1B visa program allows US companies to hire highly skilled foreign workers, many of whom come from India and work in technology, healthcare, and research sectors.Critics of the program say the government must reassess background checks and monitoring systems before continuing approvals. Supporters, however, argue that the program plays a key role in America's innovation and economic growth.In a heartbreaking twist, one of the victims of the Austin attack was 21 year old Indian American student Savitha Shan.Her death has deeply shaken the Indian American community and sparked an emotional response on social media. Many have pointed out the irony that while calls grow louder to restrict immigration, an immigrant family is mourning the loss of their daughter to an act of terror.The incident has intensified political tensions, with immigration once again becoming a flashpoint issue in Washington. As investigations continue, the broader debate over security and opportunity remains far from settled.



# After Instagram, Modi Hits Big On OTT!



One of the biggest global leaders currently active in politics is Narendra Modi who has been serving as the prime minister of India for the third consecutive term. On that note, Modi is enjoying a significant following on social media and let's have a look into the same now.Prime Minister Narendra Modi has set a new global benchmark in digital leadership by crossing 30 million subscribers on his official YouTube channel.With this achievement, he has become the most followed world leader on the platform, underlining his massive online presence and direct connect with people across the globe.His channel features speeches, government initiatives, international visits, and key national addresses, helping citizens stay informed about policy decisions and development programs.This milestone reflects how political communication has evolved in the digital age. Instead of relying only on traditional media, Modi has consistently used online platforms to communicate directly with citizens, both in India and abroad.His strong digital strategy has allowed him to reach millions instantly and maintain continuous engagement.In addition to his YouTube success, Modi has also witnessed a significant surge in followers on Instagram in recent months. He recently crossed the remarkable mark of 100 million followers on Instagram, becoming the first world leader to achieve this feat.His Instagram account shares glimpses of official events, cultural moments, and personal reflections, which resonate strongly with younger audiences.These growing numbers highlight Modi's unmatched digital influence and demonstrate how social media continues to reshape global political outreach.

# How Much Money Is US Spending On Iran Attack?



It is already known that the United States of America has partnered with Israel in the attacks against Iran, which has become a major global news.According to the latest developments, the ongoing conflict between the United States and Iran could cost the US government thousands of crores of rupees, depending on how long the conflict lasts and how widely it escalates.In just the first 24 hours of major military action, US spending on air strikes, missiles, aircraft movement and naval deployments may have exceeded over $700 million (?6,370 crore).If operations continue for weeks or months, direct military costs such as weapon replacements, troop deployments and logistics could rise to anywhere between $40 billion and $95 billion ( ?3.64 lakh crore to ?8.65 lakh crore).Experts also warn that the broader economic impact including disrupted trade, higher fuel prices and inflation could push the total cost much further, possibly above $200 billion (?18.2 lakh crore).The final bill depends heavily on how long the war lasts and the level of US involvement. Some analysts compare the potential cost to past long conflicts, noting that a prolonged engagement could end up costing as much as or more than major US military campaigns in recent decades.

# X Bans Adult Content In India: What's Next?




It's always known that Twitter (currently named X) is one of the highest used social media platforms globally and it has an insane amount of capacity when it comes to setting global political discourse.In a significant move, X, the platform formerly known as Twitter, has reportedly restricted access to some of the most concerning adult content in India. The decision comes amid increasing pressure from Indian authorities to curb the spread of obscene and explicit material online.As per the latest developments, X has geo blocked consensual adult and sexual content for users in India.This means such material may still exist on the platform globally, but it will no longer be visible within the country. The move is seen as an effort to comply with India's strict digital and information technology regulations.India has been tightening its grip on online platforms, demanding stronger moderation and faster action against harmful or inappropriate content. X had earlier challenged certain content removal rules but eventually had to align with local legal require ments.The platform, owned by Elon Musk, has faced criticism in recent years over content moderation standards. With this latest step, many believe the company is attempting to strike a balance between free speech and regulatory compliance. For Indian users, this means a cleaner feed with fewer explicit posts. Supporters are calling it a responsible move, while critics continue to debate issues around censorship and platform control.

# U.S - Iran War: Why Is Indian Rupee Crashing?



It is already known that the conflict situation between Iran and the United States of America has become a major cause of global concern. However, as shockingly triggering as it may sound, it is the Indian rupee, which is currently crashing in evaluation as compared to the American dollar.The Indian rupee has dropped to a historic low of ?92.15 against the United States dollar. This is the weakest level ever recorded for the rupee. The fall comes at a time of rising tensions in the Middle East and growing global uncertainty.With the United States involved in a war with Iran, many people expected the US dollar to weaken. Usually, wars create economic pressure on the country involved. However, in a surprising turn, the dollar has actually become stronger. Investors across the world are moving their money into the dollar, as it is seen as a safe currency during global crises.At the same time, crude oil prices have gone up sharply due to the conflict. India imports a large portion of its oil needs. When oil prices rise, India has to spend more dollars to buy oil. This increases demand for the dollar and puts pressure on the rupee.Global market tensions, rising energy costs, and strong demand for the dollar have all pushed the rupee lower. Stock markets are also under pressure due to fears of prolonged instability.Despite expectations that the dollar might fall during war, it has strengthened instead. As a result, the Indian rupee continues to struggle against the dollar in these uncertain times.

# Shocking Story Of South Indian Student Killed In Texas!




It is already known the Texas had a witnessed a significant human calamity as a mass shooting incident was reported in the area a couple of days ago. This shocking incident has left the Indian community absolutely petrified.On that note, the latest developments are suggesting that South Indian student has faced an extremely detrimental situation at the hands of the culprit. According to the latest development, a talented young Indian student named Savita is one of the victims in this horrifying mass shooting that happened in Texas, a couple of days ago.Reacting on this matter, one of the principal professors at the University commented that "Savitha was one of our superstar students at the UT Austin McCombs school of business she was set to graduate this May, and then she was on to start her career at a big professional services firm. She was a double major with honors. Involved in student organizations a light in the classroom. Absolutely crushing to lose her."Adding further, it was said that the location on 6th Street is pretty far west of Congress, and considered safe by students."Really no words to express the wave of sadness rolling over @UTexasMcCombs and @UTAustin. Other students are still in the hospital in very serious conditions this is a very tough week for our community, the families, and ATX in general. Thanks for releasing this information." The professor added.It is decided to see such a talented student from Indian origin, facing such a situation in Texas as she would have had a great hopes for her future, but her story came to an abrupt end.

రాయల్ జర్నలిజం

ROYAL JOURNALISM







## సంజూకు పొంచి ఉన్న ముప్పు - సెమీస్ లో గంభీర్ ప్లాన్ ఛేంజ్..!




టీ20 ప్రపంచ కప్ లో అసలు సిసలు సమరం మొదలైంది. భారీ అంచనాల తో టీమిండియా సెమీస్ లో అడుగు పెట్టింది. ఈ రోజు జరిగే తొలి సెమీస్ లో కివీస్ – సఫారీ టీం ల మధ్య మ్యాచ్ పైన ఆసక్తి నెలకొంది. ఇక.. ఇంగ్లాండ్ జట్టు అన్ని రంగాల్లో బలంగా ఉంది. పూర్తి ఫాంలో ఉన్న ఆటగాళ్ల పైన టీమిండియా కొత్త వ్యూహాలతో బరిలోకి దిగుతోంది. విండీస్ మ్యాచ్ హీరో సంజూ శాంసన్ కు సెమీస్ లో ఆ ఇద్దరితో ముప్పు పొంచి ఉంది. దీంతో.. ఇప్పుడు ఏం జరగబోతుందనే ఉత్కంఠ పెరుగుతోంది.టీ20 ప్రపంచ కప్ లో తొలి సెమీస్ ఈ రోజు కోల్ కతా లో కివీస్ – దక్షిణాఫ్రికా మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ లో రెండు జట్లు హోరా హోరీ పోరు తప్పేలా లేదు. భారీ స్కోర్లు నమోదు కావటం ఖాయంగా కనిపిస్తోంది. ఇక, రేపు ( గురువారం) ముంబాయిలో జరిగే రెండో సెమీస్ కోసం టీం ఇండియా సమాయత్తం అవుతోంది. వెస్టిండీస్‌తో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో సంజు శాంసన్ వీరోచిత ఇన్నింగ్స్ (50 బంతుల్లో 97 నాటౌట్)తో రాణించడంతో భారత్ సెమీ ఫైనల్లో అడుగు పెట్టింది. ఇంగ్లండ్‌తో జరిగే మ్యాచ్‌లో కూడా అందరూ సంజు పైన అంచనాలు పెరుగుతున్నాయి.అయితే, అదే సమయంలో ఇంగ్లాండ్ నుంచి సంజూకు ఇద్దరు బౌలర్లతో ప్రమాదం పొంచి ఉంది. ఇంగ్లాండ్ కీలక బౌలర్ జోఫ్రా ఆర్చర్ రూపంలో ప్రమాదం పొంచి ఉంది. గతేడాది అంతర్జాతీయ టీ20లలో ఈ ఇంగ్లీష్ పేసర్ సంజూను బాగా ఇబ్బంది పెట్టాడు. శాంసన్‌కు జోఫ్రా 23 డెలివరీలు సంధించగా.. అతడు కేవలం 25 పరుగులే సాధించాడు. ఆర్చర్ బౌలింగ్‌లో సంజు మూడు సార్లు అవుటయ్యాడు. ఒకవేళ ఇంగ్లండ్ ఆర్చర్‌తోనే బౌలింగ్ ఆరంభిస్తే.. ఓపెనర్‌గా సంజు ఆచి తూచి ఆడాల్సి ఉంటుంది. సంజూతో పాటుగా అభిషేక్ పైన ఇంగ్లాండ్ టీం గురి పెట్టింది.అదే విధంగా జోఫ్రాతో పాటు మరో బౌలర్ సామ్ కరన్ కూడా సంజుకు సవాల్ గా నిలవనున్నాడు. టీ20 మ్యాచుల్లో సామ్ కరణ్ సంజుకు 16 డెలివరీలు సంధించగా.. అతడు 21 పరుగులు చేయగలిగాడు. రెండుసార్లు అవుట య్యాడు. ఈ ప్రమాదాల్ని అధిగమిస్తేనే సంజు...భారత జట్టుకు మంచి ఆరంభం ఇవ్వగలడు. ఈ ఇద్దరి బౌలర్లతో సంజుకు ఉన్న గత గణాంకాలను పరిగణలోకి తీసుకుంటే..అభిషేక్ తో పాటుగా సంజూను ఓపెనింగ్ జోడీగా పంపిస్తారా.. ప్లేస్ మెంట్ మారుస్తారా అనేది సందేహంగా మారుతోంది. అయితే, సంజుపై టీమిండియా మేనేజ్‌మెంట్ పూర్తి నమ్మకంతో ఉన్నట్లు తెలుస్తోంది. కుడి – ఎడమ కాంబినేషన్ ఓపెనింగ్ జోడీగా కొనసాగించాలని డిసైడ్ అయ్యారు. అయితే.. అటు ఇంగ్లాండ్ సైతం ప్రధానంగా సంజూతో పాటుగా అభిషేక్, ఇషాన్ కిషన్ పైన ప్రత్యేక వ్యూహాలు సిద్దం చేస్తోంది. ఈ ముగ్గురిని కట్టడి చేస్తే తమకు ఇక సమస్య ఉండదనే లెక్కలు వేస్తోంది. దీనికి కౌంటర్ గా అటు కోచ్ గంభీర్ సైతం ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు. అటు .. వెస్టిండీస్‌తో ఆడిన జట్టుతోనే ముందుకు వెళ్లనున్నట్లు సమాచారం. తుది జట్టులో ఎలాంటి మార్పులు లేకుండానే భారత్.. ఇంగ్లండ్‌తో సెమీ ఫైనల్ కు సిద్దమైంది.

## మిస్టర్ కూల్ వేగానికి బ్రేక్: ధోనీకి భారీ జరిమానా?

టీమిండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ దిగ్గజం ఎంఎస్ ధోనీకి ఆయన సొంత నగరం రాంచీలో ఊహించని పరిణామం ఎదురైంది. తన బైకులు, కార్ల పట్ల ఎంతో మక్కువ చూపే మహేంద్ర సింగ్ ధోనీ.. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కారణంగా జరిమానాకు గురయ్యాడు. ధోనీ వాహనం నగరంలోని నిర్ణీత వేగ పరిమితిని మించి ప్రయాణించినట్లు రాంచీ ట్రాఫిక్ నిఘా వ్యవస్థ గుర్తించింది. ఈ క్రమంలో పోలీసులు మోటారు వాహనాల చట్టం 1988లోని సెక్షన్ 183 కింద ధోనీకి రూ. 1000 జరిమానా విధిస్తూ ఈ–చలాన్‌ను జారీ చేశారు.రాంచీ నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం ఏర్పాటు చేసిన అత్యాధునిక ఆటోమేటెడ్ సర్వైలెన్స్ సిస్టమ్ (జజుం) ఈ ఉల్లంఘనను ఫోటో తీసింది. ధోనీ నివాసం సమీపంలోనే ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. సాధారణంగా ట్రాఫిక్ నిబంధనలను పాటించడంలో ముందుండే ధోనీ.. ఇలా ఓవర్ స్పీడింగ్ చేస్తూ కెమెరాలకు చిక్కడం అభిమానుల మధ్య చర్చనీయాంశంగా మారింది. జరిమానా మొత్తం చిన్నదే అయినప్పటికీ.. ధోనీ వంటి సెలబ్రిటీ కావడంతో ఈ వార్త సోషల్ మీడియాలో దావాగ్నిలా వ్యాపించింది.ధోనీకి ఈ ట్రాఫిక్ జరిమానా పడటం ఒక్కటే కాదు, గత కొన్ని రోజులుగా ఆయన చుట్టూ మరికొన్ని వివాదాలు కూడా నెలకొన్నాయి. రాంచీలోని హర్మూ రోడ్డులో నివాసం కోసం కేటాయించిన స్థలాన్ని వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నారంటూ జార్ఖండ్ స్టేట్ హౌసింగ్ బోర్డ్ ఆయనకు నోటీసులు పంపింది. ఓ నివాస ప్రాంతంలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం చట్ట విరుద్ధమని అధికారులు పేర్కొన్నారు. ఇప్పుడు ట్రాఫిక్ చలాన్ తోడవ్వడం ఆయనకు కొంత ఇబ్బందికరంగా మారింది.ఇవన్నీ ఒక ఎత్తు అయితే, క్రికెట్ మైదానంలో ధోనీ తన పతాక స్థాయి ప్రదర్శన ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. ఐపీఎల్ 2026 సీజన్ కోసం ఇప్పటికే ఆయన చెన్నై సూపర్ కింగ్స్ శిబిరంలో చేరి నెట్ ప్రాక్టీస్ మొదలుపెట్టారు. 44 ఏళ్ల వయసులో కూడా ఆయన బ్యాటింగ్ పవర్ ఏమాత్రం తగ్గలేదని ప్రాక్టీస్ సెషన్లు చెబుతున్నాయి. గత సీజన్ (2025)లో సీఎస్కే పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచి తన అభిమానులను నిరాశపరిచింది. ఆ చేదు జ్ఞాపకాన్ని తుడిచేసి, ఈసారి ఐదోసారి కప్పును అందించడమే లక్ష్యంగా ధోనీ కసరత్తులు చేస్తున్నాడు.

# కనకవతి కూడా హద్దులు చెరిపేసిందా?




కన్నడ చిత్రం టాక్సిక్ భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ అయినా? అందులో బోల్డ్ కంటెంట్ కూడా అంతే హైలైట్ అవుతుందని చిన్న టీజర్ తోనూ ప్రూవ్ అయింది. ఆగి ఉన్న కారులో అశ్లీల సన్నివేశంతో ఓ యాక్షన్ సన్నివేశాన్ని లేడీ డైరెక్టర్ గీతూమోహన్ దాస్ ఎంతో క్రియేటివ్ గా డిజైన్ చేసింది. ఓ లేడీ అయి ఉండి అంతటి సాహసం చేయడం చిన్న విషయం కాదు. ఆ పరంగా చూస్తే? గీతూ మోహన్ దాస్ పై కొంత వ్యతిరేకత కూడా వ్యక్తమైంది. అయినా వాటిని గీతూ లైట్ తీసుకుంది. సినిమాలో తాను చెప్పాలనుకున్న పాయింట్ ని నిర్మొహమాటంగా, నిరభ్యంతరంగా చెప్పేస్తుందని క్లారిటీ వచ్చేసింది.ఎన్ని విమర్శలొచ్చినా? ఎవ్వరేమనుకున్నా పట్టించుకునే టైప్ కాదు. నా దారి నాదే అంటూ ముందుకెళ్లిపోతుంది. ఇక సినిమాలో అందమైన భామలకు కొదవలేదు. కియారా అద్వాణీ , నయనతార, హుమా ఖురేషీ, తారా సుతారియా, రుక్మిణీ వసంత్ ఇలా అందమైన భామలంతా నటిస్తున్నారు. తెరంతా రంగుల మయం కావడం ఖాయం. టాక్సిక్ లో ఎవరు ఎలాంటి పాత్రర పోషిస్తున్నారు? అన్నది నేరుగా సినిమా చూసి తెలుసుకోవడం తప్ప గీతూ ఎక్కడా హింట్ ఇవ్వలేదు. హీరోయిన్ రోల్ మాత్రం కియారా పోస్తుందని క్లారిటీ ఉంది. మిగతా పాత్రలకు సంబంధించి ఎలాంటి సమాచారం లేదు.అయితే లీకైన సమాచారం ఏంటంటే? సినిమాలో రుక్మిణి వసంత్ బోల్డ్ పాత్రలో కనిపించబోతుందట. ఓ డాన్ కి ప్రియురాలి పాత్రలో కనిపించనుందట. దీనిలో భాగంగా అమ్మడు బెడ్ రూమ్ సీన్స్ లో కూడా కనిపించనుందని కోలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. ఇప్పటి వరకూ మీరు చూసిన కనకవతి వేరు ఇకపై చూడ బోయే కనకవతి వేరు? అంటూ మీడియా కథనాలు అంతకంతకు వేడెక్కిస్తున్నాయి. అయితే ఇంత వరకూ రుక్మిణీ వసంత్ పై డీసెంట్ ఇమేజ్ మాత్రమే ఉంది. పోషించిన పాత్రలు కూడా అంతే డీసెంట్ గా ఉంటాయి.ఎక్కడా అసభ్యతకు, అశ్లీలతకు తావు లేకుండానే నటించింది. క్లాసిక్ రోల్స్ లోనే ఎక్కువగా కనిపించింది. కానీ టాక్సిక్ అలాంటి కంటెంట్ కాదు. బోల్డ్ గా ఉంటుంది. డ్రగ్స్ మాఫియా చుట్టూ తిరిగే ఇంటర్నేషన్ కాన్సెప్ట్ ను తీసుకున్నారు. ఇలాంటి కథా నేపథ్యమంటే? గాళ్స్ పాత్రలు కూడా అంతే బోల్డ్ గా ఉంటాయి. గన్స్, మత్తు పదార్థాలు, క్రైమ్ చుట్టూ కథ నడుస్తుంది. ఇలాంటి కథల్లో ఉమెన్ పాత్రలు అంతే హాట్గా హైలైట్ అవుతుంటాయి.అయితే రుక్మిణీ వసంత్ సినిమాల్లో పద్ధతిగా కనిపించినా సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో మాత్రం అప్పుడప్పుడు మోడ్రన్ ఫోటోషూట్స్ తో ఆమెలోని గ్లామరస్ యాంగిల్‌ను హైలైట్ చేసింది. వెస్ట్రన్ వేర్ –స్టైలిష్ అవుట్‌ఫిట్స్‌లో ఎంతో ఎలిగెంట్‌గా కనిపిస్తుంది.

# మళ్లీ మెగా మాస్ తోనా? సరి కొత్తగానా?!



మెగాస్టార్ చిరంజీవిని ఓ మాస్ అభిమాని డైరెక్ట్ చేస్తే ఎలా ఉంటుంది? అన్నది –వాల్తేరు వీరయ్య–లో చూసాం. చిరంజీవి హీరోగా బాబి కొల్లి దర్శకత్వంలో తెరకెక్కిన మాస్ ఎంటర్టైనర్ –వాల్తేరు వీరయ్య– ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. మెగాస్టార్ పై బాబి అభిమానమంతా ఆ సినిమాలో చూపించాడు. నిజానికి వెండి తెరపై అలాంటి చిరంజీవిని చూసి చాలా కాలమవుతుంది. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత మెగాస్టార్ లో అసలైన మాస్ ని బాబి చూపించాడు. 1993లో చిరంజీవి నటించిన –ముఠామేస్త్రి– సమీపంగానే –వాల్తేరు వీరయ్య– లో క్యారక్టరైజేషన్ ఉంటుంది.'ముఠామేస్త్రి' తర్వాత ఆ రేంజ్ ఊర మాస్ ను మెగాస్టార్ మరే సినిమాలో ప్రయత్నించలేదు. ఆ పాయింట్ ను బేస్ చేసుకునే బాబి తెలివిగా –వాల్తేరు వీరయ్య–లో హైలైట్ చేసి సక్సెస అయ్యాడు. 1993–2023 మధ్యలో కూడా చిరంజీవి కొన్ని మాస్ పాత్రల్లో కనిపించారు. కానీ వీరయ్య పాత్రకు వచ్చిన రెస్పాన్స్ రాలేదు. తాజాగా ఇదే కాంబినేషన్ లో చిరంజీవి 158వ చిత్రం లాక్ అయిన సంగతి తెలిసిందే. –వాల్తేరు వీరయ్య– విజయం సహా బాబి గత విజయాలు చూసే చిరంజీవి మరో అవకాశం కల్పించారు. బాబి కెరీర్లో ఒక్క ఫెయిల్యూర్ తప్ప మిగతా సినిమాలన్నీ బాగానే ఆడాయి.మాస్ కంటెంట్ ని పర్ఫెక్ట్ గా డీల్ చేయగల దర్శకుడు బాబి. ఆ విషయంలో హీరోల్ని పైకి లేపగలడు? బ్యాలెన్స్ గాను చూపించగలడు. ఆ నమ్మకంతోనే చిరంజీవి మరో ఆలోచన లేకుండా ఛాన్స్ ఇచ్చారు. ఇటీవలే –మన శంకర వరప్రసాద్ గారు–తో చిరంజీవి ఖాతాలో మరో విజయం నమోదైంది. ఇందులో క్లాస్ ప్లస్ మాస్ చిరంజీవిని హైలైట్ చేసారు. ఈ సినిమా క్లాస్ కంటే మాస్ కే బాగా కనెక్ట్ అయింది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ 158వ సినిమా కంటెంట్ ఉలా ఉంటుంది? అన్న దానిపై అభిమానుల్లో ఆసక్తి మొదలైంది. బాబి గత సినిమాలను దృష్టిలో పెట్టుకుని రకరకాల గెస్సింగ్స్ తెరపైకి వస్తున్నాయి.మళ్లీ ఊర మాస్ ఎంటెంట్ తోనే వస్తున్నారా? అన్నది కొందరి అంచనా అయితే క్లాస్ ప్లస్ మాస్ ని జోడించి చూపించబోతున్నాడు? అన్నది ఇంకొంత మంది వాదన. మరోవైపు పూర్తిగా స్టైలిష్ యాక్షన్ చిత్రాన్నే తీస్తున్నాడు? అన్నది మరో వెర్షన్. మరి దీనిపై క్లారిటీ రావాలంటే? ఇంకొంచెం సమయం పడుతుంది. సాధారణంగా ఏ దర్శకుడికైనా ఓ ఫ్లేవర్ ఉంటుంది. ఆ ఫ్లేవర్ దాటి రావడం అంత సులభం కాదు. ఎలాంటి అంశాన్ని తీసుకున్నా? ఆ ఫ్లేవర్ కథలో కనిపిస్తుంది. మరి అన్నయ్య కోసం బాబి తన ఫ్ ఫ్లేవర్ ని దాటొస్తాడా? తన కోణంలో బాస్ ని ఆవిష్కరిస్తాడా? అన్నది చూడాలి. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుంది.

# నితిన్ సైలెంట్ గా కాన్సంట్రేట్ చేశారా?



వరుస సినిమాలు చేస్తున్నా రిజల్ట్ మాత్రం ఫ్లాపులే.. హిట్ కోసం ఎదురు చూస్తూ ఏళ్లే గడిచిపోయాయి. అందుకే ఇప్పుడు పూర్తి ఫోకస్ వర్క్ పైనే పెట్టేశారట టాలీవుడ్ యంగ్ హీరో నితిన్. ఒకప్పుడు మంచి చిత్రాలతో మెప్పించిన ఆయన.. ఇప్పుడు హిట్ కోసం వెయిట్ చేస్తూనే ఉన్నారు. అదే సమయంలో కెరీర్ స్టార్టింగ్ నుంచే ఇతర ఈవెంట్స్, ఫంక్షన్లలో పెద్దగా కనిపించని ఆయన.. ఇప్పుడు అయితే అస్సలు లైమ్ లైట్ లోకి రావడం లేదు.మీడియా హడావుడి కంటే షూటింగ్ సెట్లకే పరిమితమై, సైలెంట్ గా తన అప్ కమింగ్ సినిమాల కోసం కష్టపడుతున్నారని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. ఒకప్పుడు వరుస విజయాలతో మంచి జోష్ లో ఉన్న నితిన్ కు భీష్మ తర్వాత ఆ స్థాయి బ్లాక్ బస్టర్ మాత్రం దక్కలేదు. మధ్యలో పలు సినిమాలు చేసినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో కెరీర్ గ్రాఫ్ కొంత తగ్గింది.ముఖ్యంగా ఇటీవల వచ్చిన రాబిన్ హుడ్, తమ్ముడు చిత్రాలపై అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. కానీ అవి కూడా బాక్సాఫీస్ వద్ద నిలబడలేకపోయాయి. దీంతో ఇకపై కథల ఎంపికలో చాలా జాగ్రత్తగా ఉండాలని నితిన్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన బ్యాక్ టూ బ్యాక్ కొత్త ప్రాజెక్టులకు కమిట్ కావడం ఆసక్తి కలిగిస్తోంది. రీసెంట్ గా తన 36వ చిత్రాన్ని ప్రకటించారు.ఆ సినిమాకు వర్సటైల్ డైరెక్టర్ వీఐ ఆనంద్ దర్శకత్వం వహించనున్నారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై నిర్మాత శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్న ఆ చిత్రం సైన్స్ ఫిక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందనుందని సమాచారం. కొత్త కథనం, కొత్త విజువల్స్ తో ప్రేక్షకులకు విభిన్న అనుభూతి ఇవ్వాలనే లక్ష్యంతో టీమ్ పనిచేస్తోంది. సినిమాలో నితిన్ పాత్ర కూడా స్పెషల్ గా ఉండబోతుందట.అన్నదమ్ముల కథాంశంతో తెరకెక్కనున్న ఆ చిత్రంలో ఆయన డ్యూయల్ చేయనున్నారని టాక్. గతంలో కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన అల్లరి బుల్లోడులో డబుల్ రోల్ చేసిన నితిన్, చాలా కాలం తర్వాత మళ్లీ రెండు విభిన్న పాత్రల్లో కనిపించబోతుండటం అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది. ఇక మరోవైపు గీతా ఆర్ట్స్ బ్యానర్ లో ఆయ్ సినిమాతో దర్శకుడిగా పరిచయమైన అంజి కె. మణిపుత్ర చెప్పిన కథకు కూడా నితిన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం.ఆ ప్రాజెక్ట్ ను తన సొంత సంస్థ శ్రేష్ఠ మూవీస్ పై నిర్మించే ఆలోచనలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఏదేమైనా నితిన్ ఇప్పుడు పబ్లిసిటీకి దూరంగా, కంటెంట్ కు దగ్గరగా ఉన్నట్లు కనిపిస్తున్నారు. బయట కనిపించకపోయినా, సెట్స్ పై మాత్రం ఫుల్ బిజీగా ఉన్నారు. సైలెంట్ గా కాన్సంట్రేట్ చేస్తున్నారు. మరి హార్డ్ వర్క్ ఆయనకు గట్టి కంబ్యాక్ తీసుకువస్తుందా అన్నది వేచి చూడాలి. అభిమానులు మాత్రం మరో సాలిడ్ హిట్ కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. మరేం జరుగుతుందో..

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM